నవతెలంగాణ
నమస్తే తెలుగు దినపత్రిక
మహబూబ్‌నగర్
సోమవారం ఫిబ్రవరి 05, 2024 www.navatelangana.com

సేవాలాల్ జయంతిని అధికారికంగా సెలవుదినంగా ప్రకటించాలి



నవ తెలంగాణ- మహమ్మదాబాద్

రాష్ట్ర ప్రభుత్వం ఫిబ్రవరి 15న సేవాలాల్ 285 వ జయంతి సందర్భంగా అధికారికంగా సెలవుదినంగా ప్రకటించాలని గోర్ శిక్వాడి, మండల అధ్యక్షులు గోపాల్, పాండు అన్నారు. ఆది వారం మండల కేంద్రంలోని గిరిజన తాండ లలో ఉన్న గిరిజన సర్పంచ్ లను 5 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా గిరిజన సర్పంచులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.గిరిజన తాండలకు సర్పంచులు 5 సంవత్సరాలు చేసిన సేవలు, తాండలను అభివృద్ధి చేసిన పనులు మరవని జ్ఞాపకాలు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శాంతి రంగ్య సర్పంచులు శ్రీదేవి, గీత పాండు, ఎంపీటీసీ లక్ష్మీ మోహన్,నీలేష్, రమేష్,బాలాజీ,రవి గిరిజన నాయకులు దేవుజా,పాండు నాయక్, ప్రభు,లక్ష్మణ్, సూర్య, పాల్గున తదితరులు గిరిజన నాయకులు పాల్గొన్నారు.

సర్పంచ్ కు ఆత్మీయ సన్మానం




నవతెలంగాణ-గండీడ్

ఐదేళ్ల పదవీకాలం ఫిబ్రవరి1న పూర్తి చేసుకున్న సందర్భంగా ఆదివారం గ్రామస్తుల సమక్షంలో పార్టీలకతీతంగా గ్రామ సర్పంచ్ జితేందర్ రెడ్డి, ఉపసర్పంచ్,వార్డ్ మెం బర్లను ఘనంగాసన్మానించారు. ఈ సందర్భంగా జితేందర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామస్తులు నాపై నమ్మకంతో సర్పంచిగా గెలిపిం చినందుకు గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేశానని గ్రామ అభివృద్ధికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్య వాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం లో గ్రామ పెద్దలు ఉషన్న,కిష్టయ్య, లక్ష్మీనారాయణ, నరసింహారెడ్డి, నారాయణరెడ్డి, అంజిలయ్య, వెంకట్ రాములు, ఆనందం, రామకృష్ణారెడ్డి, బసయ్య, గ్రామ పెద్దలు,యువకులు పాల్గొన్నారు.

ఆర్టీసీ ప్రయాణికులకు కష్టాలెన్నో..

- ఓవర్ లోడు తో ఆగిపోతున్న డొక్కు బస్సులు
- గమ్యం చేరడానికి అరు గంట ఆలస్యం
- బస్సులో సీట్లన్నీ మహిళకే
- కిక్కిరిసిపోతున్న ప్రయాణికులు
- ఆర్టీసీ ప్రయాణం అంటేనే బెంబేలెత్తిపోతున్న పురుషులు, మహిళలు





నవ తెలంగాణ - మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి

నాగర్ కర్నూల్ నుండి అచ్చంపేటకు వెళ్లే బస్సు లో ప్రయాణికులు రెండింతలు పెరిగారు. అచ్చంపేట వెళ్లాలంటే గంట పది నిమిషాలు నిలబడి ప్రయాణం చేయాల్సిందే. సీట్లు లేక గంటల తరబడి నిలబడి ఉండడంతో నా వెన్నెముక సమస్య వచ్చింది. ప్రయాణం అంటేనే దడుసు కునే పరిస్థితులు నెలకొన్నాయని ముని రామయ్య ఆవేదన వెలుబుతున్నారు. ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం అని ప్రకటించడం ఆనందించదగిన విషయమే. అయితే దానికి సంబంధించిన విదివిధానాలు రూపొందించకపోవడం ప్రయాణికులకు తగిన బస్సులను ఏర్పాటు చేయకపోవడం వల్ల ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఓ సీనియర్ ప్రయాణికులు శంకర్ అంటున్నారు.

కొత్త బస్సులు లేక

పెరిగిన ప్రయాణికులకు అనుగుణంగా బస్సులు పెంచకపోవడం వల్ల ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. ఆటోలు ప్రైవేటు వాహనాలలో వెళ్లే మహిళలు 90 శాతం మంది తాజాగా ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేస్తున్నారు. పెరిగిన ప్రయాణికులకు అనుగుణంగా ఆర్టీసీ శాఖ కొత్త బస్సులను ఏర్పాటు చేయడం లేదు. ముఖ్యంగా కాలం చెల్లిన బస్సులు ఉండడంవల్ల బస్సుల్లో వేగం ఉండటం లేదు. అధిక లోడు వల్ల బస్సులు గమ్యానికి చేరుతాయా లేదో అనే పరిస్థితులు ఉన్నాయి. అనేకచోట్ల గమ్యం చేరకుండా అని బస్సులు నిలిచిపోతున్నాయి. టైర్లు పగిలిపోతున్నాయి. వచ్చే ఎండాకాలంలో ఈ ప్రమాదాలు మరింత పెరిగే అవకాశాలున్నాయి. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి కొత్త బస్సులను ఏర్పాటు చేయడంతో పాటు విధివిధానాలు రూపొందించి ప్రయాణికుల సమస్యలను తీర్చాలని పను పార్టీలు ప్రజాసంఘాలు కోరుతున్నాయి.

కష్టాల్లో ప్రయాణికులు



పురుష మహిళా ప్రయాణికులు ఆర్టీసీ బస్సు అంటేనే పెదవి విరిసే పరిస్థితి నెల కొన్నది. ఆర్టీసీ బస్సులు ప్రయాణం ప్రధానంగా అధిక రద్దీ వల్ల నిలబడి వెళ్లాల్సి వస్తుంది. దీంతో చంటి పిల్లలు గర్భిణీ స్త్రీలు వృద్ధులు ఇబ్బందులు పడుతున్నారు. ఒక బస్సులో ఒక ట్రిప్పు 70 మంది ప్రయాణి స్తున్నా రంటే ప్రయాణికుల సమస్యలు ఏ స్థాయిలో ఉన్నాయో మనకు తెలు స్తుంది. మహిళలు రహదారి వెంట ప్రతి చిన్న స్టాప్ దగ్గర చెయ్యెత్తి బస్సులు ఆపుతున్నారు. దీంతో బస్సు గమ్యం చేయడానికి ఆలస్యం అవుతుంది. ప్రభుత్వ ఉద్యోగులు కార్మికులు విధుల్లోకి ఆలస్యంగా చేరవలసి వస్తుంది. ఆర్టీసీ బస్సుల్లో మహిళల రద్దీ పెరగడం వల్ల గొడవలు సైతం జరుగుతున్నాయి. గొడవల నివారణకు కండక్టర్ శక్తి సరిపోడం లేదు. అందుకే ఆర్టీసీ ఎండి ప్రయాణికుల కోసం విధివిధానాలను రూపొందించి వెలువరించాలని కోరుతున్నారు. ముఖ్యంగా కాలం చెల్లిన బస్సుల వల్ల వేగం పరిమితంగానే ఉంటుంది. ఒక్కో సీటు మీద విండో దగ్గర ఒక మహిళ కూర్చొని మరో సీటును ఖాళీగా ఉంచుతున్నారు. ఖాళీ సీట్లు పురుష ప్రయాణికులు కూర్చో వడాన్ని సైతం మహిళలు నిరాకరిస్తున్నారు. పర్యవేక్షణ లోపం వల్ల ప్రయాణికుల్లే కాక సిబ్బంది సైతం ఇబ్బందులు పడుతున్నారు.

ఆర్టీసీ ప్రయాణం అంటేనే మహిళ పురుష ప్రయాణికులు చిరాకు పడుతున్నారు. గంటల తరబడి నిలబడి ప్రయాణం చేయలేక తల్లడిల్లుతున్నారు. ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణమన్న తర్వాత పరిమితికి మించి ప్రయాణం చేస్తున్నారు. బస్సులో 70శాతం మహిళలే ప్రయాణం చేయడంతో పురుష ప్రయాణికులు విసుక్కుంటున్నారు. కాలం చెల్లిన బస్సులు ఎప్పుడు ఎక్కడ అయిపోతాయో తెలియని పరిస్థితి నెలకొన్నది. ఒకవైపు ప్రయాణికులు లేక ఆటో కార్మికులు విలవిలలాడుతుంటే మరోవైపు బస్సులు కిక్కిరిసి ఉండడంతో అటు ప్రయాణికులు ఇటు సిబ్బంది ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు.

నేను 10 గంటల 30 నిమిషాలకు మహబూబ్నగర్ లోని ప్రభుత్వ కార్యాలయానికి చేరుకోవాలి. అక్కడ తంబు వేస్తేనే లోనికి ప్రవేశం ఉంటుంది. నేను ఇక్కడ 9 గంటల 15 నిమిషాలకు బస్సు ఎక్కితే అక్కడికి 10:30 కు చేరుకునే వాడిని. ప్రయాణికులు అధికంగా ఉండడం ప్రతి స్టేజి దగ్గర ఆగడం ఓవర్ లోడ్ వల్ల అరగంట ఆలస్యం అవుతుంది. దీంతో మరో అరగంట ముందుగా బస్సు ఎక్కాల్సిన పరిస్థితి నెలకొందనీ నాగర్ కర్నూల్ నుండి మహబూబ్నగర్ కు ప్రతిరోజు వెళ్లే ప్రభుత్వ ఉద్యోగి చీర్ల వెంకటేష్ ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు.

ఆర్థోపెడిక్ సర్జన్స్ రాష్ట్ర అధ్యక్షునిగా గద్వాల వాసి

- బిజ్జారం గ్రామానికి చెందిన డాక్టర్ యంగల్ తిమ్మారెడ్డి ఏకగ్రీవ ఎన్నిక



నవ తెలంగాణ- మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి

ఆర్థోపెడిక్ సర్జన్స్ రాష్ట్ర అధ్యక్షునిగా గద్వాల వాసి డాక్టర్ యంగల్ తిమ్మారెడ్డి ఎన్నికయ్యారు. ఆయన స్వగ్రామం మల్దకల్ మండలం బిజ్జారం. ఆదివారం కరీంనగర్ లో జరిగిన తొమ్మిదవ ఆర్థోపెడిక్ సర్జన్స్ రాష్ట్రస్థాయి సదస్సులో తిమ్మారెడ్డిని ఏకగ్రీవంగా రాష్ట్ర అధ్యక్షునిగా ఎన్నుకున్నారు. ప్రస్తుతం తిమ్మారెడ్డి ఉస్మానియా మెడికల్ కళాశాల మరియు జనరల్ హాస్పిటల్లో ప్రొఫెసర్, ఆర్థోపెడిక్ విభాగం అధిపతిగా విధులు నిర్వహిస్తున్నారు. గతంలో నిజామాబాద్ మెడికల్ కళాశాలలోనూ ఆయన ఆర్థోపెడిక్స్ విభాగం హెచ్ఓడిగా పనిచేశారు. గద్వాల ప్రాక్టీసింగ్ హైస్కూల్లో పదవ తరగతి వరకు చదివిన తిమ్మారెడ్డి, ఇంటర్ ఎంఎల్డీ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అభ్యసించారు. ఎంసెట్ లో రాష్ట్రస్థాయిలో 11వ ర్యాంక్ సాధించి ఉస్మానియా మెడికల్ కళాశాలలో ఎంబిబిఎస్ పూర్తి చేశారు. పీజీఐ కళాశాల చండీగర్ లో జనరల్ సర్జరీ, ఉస్మాని యా మెడికల్ కళాశాలలో ఆర్థోపెడిక్స్ లో ఎమ్మెస్ పూర్తి చేశారు. 4,000 మంది ఎంబీబీఎస్, 600 మంది పీజీ విద్యార్థులకు ఆయన శిక్షణను అందించారు. సుమారు 600 మందికి పైగా రోగులకు మోకాలి చిప్ప మార్పిడి శస్త్ర చికిత్స ఉచితంగా చేశారు. అనేక క్లిష్టమైన ఆర్థోపెడిక్ సర్జరీలను కూడా తిమ్మారెడ్డి సులువుగా చేసి అనేకమంది రోగులు కోలుకునేలా చేశారు. అనేక రాష్ట్ర, జాతీయ స్థాయి సెమినార్ లలో డాక్టర్ తిమ్మారెడ్డి ప్రసంగించారు.తమ గ్రామానికి చెందిన డా. తిమ్మారెడ్డి ఆర్థోపెడిక్ సర్జన్స్ రాష్ట్ర అధ్యక్షునిగా ఎంపికవడం పట్ల జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం బిజ్జారం గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు

మాది ప్రజల ప్రభుత్వం : ఎమ్మెల్యే



మహబూబ్ నగర్ : ఇది ప్రజల ప్రభుత్వమని స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం టౌన్ లోడింగ్ అండ్ అన్ లోడింగ్ హమాలీ సంఘం ఆధ్వర్యంలో జరిగిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన ప్రసంగించారు. మీరంతా కూడా ధర్మం వైపు నిలబడినందుకు మీ అందరి సంక్షేమం కోసం పనిచేయడం నా కనీస ధర్మం అని, ఆయన చెప్పారు. అన్ని విధాలా మీ అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. అంతే కాకుండా గడియారం చౌరస్తా వద్ద హమాలి సంఘం సభ్యుల కోసం షెడ్ నిర్మాణం, బోరు బావి ఏర్పాటు కోసం ఫిబ్రవరి చివరినాటికి పూర్తి చేస్తామని, అలాగే ఎండ వేడిమి నుంచి ఉపశమనం చెందేలా కూలర్లు కూడా ఏర్పాటు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ ప్రభుత్వం విద్య వైద్యం పై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుంది అని, క్లిష్టమైన పరిస్థితుల్లో మనకు ఉపయోగపడే విధంగా ప్రతి ఒక్కరూ తప్పకుండా వారి ఆదాయం వనరులను దృష్టి లో ఉంచుకొని ఆరోగ్య భీమా తప్పక తీసుకోవాలి అని, మీ పిల్లల భవిష్యత్తు ను దృష్టిలో ఉంచుకుని మీ పిల్లలను మంచిగా చదివించాలని ఆయన సూచించారు.అనంతరం ఎమ్మెల్యే గారిని సంఘం సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎన్ పి వెంకటేష్, సిరాజ్ ఖాద్రీ, లక్ష్మణ్ యాదవ్, సుధాకర్ రెడ్డి, హమాలి సంఘం సభ్యులు గోనెల నర్సింహులు, గోనెల ఆంజనేయులు, గోకరి నర్సింహులు, కంచనిపల్లి యాదయ్య, గోనెల గోవర్ధన్, గోనెల వేంకట్రాములు, గోనెల నాగరాజు, తదితరులు పాల్గొన్నారు

కేంద్ర బడ్జెట్ ప్రజలను మోసం చేసేగా..



మహబూబ్ నగర్ : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఓటాన్ అకౌంట్ బడ్జెట్ పూర్తిగా ప్రజలను మోసం చేసేవిధంగా ఉందని టీపీసీసీ అధికార ప్రతినిధి హర్షవర్ధన్ రెడ్డి విమర్శించారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కేంద్ర బడ్జెట్ లో శ్రీరామందిరం నిర్మాణం గురించి ప్రస్తావించడం సరికాదన్నారు. రాంమందిరం ఒక ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్మాణం జరిగిందని, దానిని ఆర్థికమంత్రి ప్రసంగంలో రావడం తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. బడ్జెట్ లో 13 శాతం ఆర్థికపరమైన అభివృద్ధి పెరిగితే 42 శాతానికి వ్యయానికి తగ్గిందన్నారు. పెరిగిన ఆదాయాన్ని కార్పొరేట్లకు వెళ్లిందని, ప్రజ లకు ఎలాంటి ప్రయోజనం కలగలేదని ఆరోపించారు. అప్పర్ బద్ర ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇచ్చి, పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి జాతీయ హోదా ప్రస్తావన లేదన్నారు. జిల్లా బీజేపీ నాయకులు దీనిపై ప్రజలకు ఏం సమాధానం చెబుతారని డిమాండ్ చేశారు. బడ్జెట్లో ఎన్ఆర్జీఎస్ కు నిధులు తక్కువ చేశారని అన్నారు. 2018-22 వరకు నాలుగు ఆర్థిక సంవత్సరాల్లో వ్యవసాయ రంగానికి కేటాయించిన నిధులు రూ. లక్షా 5వల 314 కోట్లను ఖర్చు పెట్టకుండా సరేండర్ చేసిన అసమర్థ ప్రభుత్వమని ఆరోపించారు.సమావేశంలో జిల్లా మీడియా సెల్ కన్వీనర్ సీజే బెనహర్ పాల్గొన్నారు.

విద్యార్థుల సమస్యల కోసం నిరంతరంగా పోరాటం



నవ తెలంగాణ- మిడ్జిల్

విద్యార్థుల సమస్యల కోసం నిరంతరంగా పోరాటం చేస్తానని మండలంలో ఎన్ఎస్ఐను బలోపేతమే లక్ష్యంగా పనిచేస్తానని ఎన్ఎస్యుఐ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బసవరాజు తెలిపారు. వాడ్యాల్ గ్రామానికి చెందిన మాధారం బస్వరాజ్ ను రాష్ట్ర ఎన్ఎస్యుఐ అధ్యక్షులు, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ ఆదివారం నియమించారు. ఈ సందర్భంగా బస్వ రాజ్ మాట్లాడుతూ, ఎన్ఎస్యుఐ రాష్ట్ర అధ్యక్షులు బల్మూరి వెంకట్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కార్యకర్తల కృషి మరువలేనిదని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొస్తున్న ప్రతి సంక్షేమ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత ప్రతి ఎన్ ఎస్ యు ఐ కార్యకర్త పైన ఉందని తెలిపారు. విద్యార్థులకు పాఠశాలలు, కళాశాలలో మౌలిక సదుపాయాల రూపకల్పన కు కృషి చేస్తానని తెలిపారు. గత పది సంవత్సరాల నుంచి గ్రామీణ ప్రాంతాలలో పేద విద్యార్థులకు విద్య నిర్వీరం అయిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. తన నియామకాన్ని సహకరించిన జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డికి, ఎన్ఎస్యు ఐ రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ కి రాష్ట్ర నాయకులకు మండల నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

విద్యా ,వైద్యమే నా లక్ష్యం

- డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జ్యోతి రావు పూలే విగ్రహావిష్కరణలో ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి
- మహనీయుల బాటలో నడుద్దాం : మాజీ మంత్రి వి శ్రీనివాస్ గౌడ్



నవతెలంగాణ- హన్వాడ

తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడిన ప్రజా పాలనలో విద్య వైద్యం కోసం అత్యధిక నిధులు కేటాయించి మహబూబ్‌నగర్ నియోజకవర్గాన్ని రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలిపేందుకు చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే ఏ న్నం శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మండల పరిధిలోని పెద్దదర్ పల్లి గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జ్యోతిరావు పూలే విగ్రహావిష్కరణ మాజీ మంత్రి వి శ్రీనివాస్ గౌడ్ ఎంపీ మన్నె శ్రీనివాస్ రెడ్డి గారితో కలిసి ప్రారంభించారు ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశాల్లో మాట్లాడారు మహాత్మ జ్యోతిరావు పూలే డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జాతి నిర్మాతలని అన్నారు పూలే అంబేడ్కర్ ఇద్దరు కూడా అంటారని తనం కుల వ్యవస్థ నిర్మూలన తో పాటు మహిలోద్ధరణకు కృషి చేశారని అన్నారు రాజ్యాంగం నిర్మాత స్వాతంత్ర భారత తొలి న్యాయ శాఖ మంత్రి గా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఖ్యాతి గడించాలని అన్నారు రాజు సైనికుడు విద్యావంతులు నిరక్షరాష్యుడు పేద ధనిక అనే భేదం లేకుండా అన్ని కులాలకు మతాలకు అందరికీ ఓటు హక్కును అందించడం కాకుండా ప్రజలకు సమాన హక్కులను పొందడానికి రాజ్యాంగం రచించారని అన్నారు మహిళలకు అణగారిన కులాలను ప్రజలకు విద్యను అందించే విధంగా ఆయన కృషి చేశారని అన్నారు పాఠశాలకు సంబంధించిన ఏ విషయమైనా నన్ను నేరుగా సంప్రదించవచ్చని విద్యా వ్యవస్థను బలోపేతం చేసేందుకు కృత నిశ్చయంతో ఉన్నానని అన్నారు అలాగే ప్రతి ఒక్కరు తప్పకుండా తమ కుటుంబానికి ఆరోగ్య భీమా తీసుకోవాలని క్లిష్ట పరిస్థితుల్లో మనకు శ్రీరామరక్షగా ఆరోగ్య భీమా ఉపయోగపడుతుందని అన్నారు మాజీ మంత్రి వి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ జ్యోతిరావు పూలే సావిత్రిబాయి బాలికల కోసం ఒక పాఠశాల ప్రారంభించి ఆదర్శ దంపతులుగా కీర్తించబడ్డారని అన్నారు విద్య యొక్క విశిష్టతను గుర్తించిన మొదటి సంఘసంస్కర్తలు పూలే సావిత్రిబాయి అని అన్నారు. కార్యక్రమంలో ఎంపీ మన్నె శ్రీనివాస్ రెడ్డి, మాజీ మార్కెటింగ్ గిడ్డంగుల శాఖ చైర్మన్ రజిని సాయిచంద్ ,ఎంపీపీ బాలరాజ్ ఎంపీటీసీ మన్నెమ్మ సుధాకర్ రెడ్డి బాలగౌడ్ యాదయ్య, మాజీ సర్పంచ్ వెంకన్న, చంద్రశేఖర్ ,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు టాంకర కృష్ణయ్య ,యాదవ్ లక్ష్మణ్ యాదవ్, లింగం నాయక్, ప్రముఖ వాగేయకారుడు గిద్దె రాం నరసయ్య టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కర్ణాకర్ గౌడ్ కృష్ణయ్య గౌడ మాజీ ఎంపీపీ ఎంపీటీసీ వడ్ల శేఖర్ మాజీ జెడ్పిటిసి నరేందర్ రమణారెడ్డి కళాకారులు కిందింటి కిరణ్ ఎర్ర నరసింహ బాలయ్య గ్రామస్తులు పాల్గొన్నారు

22 నుంచి లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు



నవతెలంగాణ-గండీడ్

మండల పరిధిలోని జంగంరెడ్డిపల్లి గ్రామంలో వెలసిన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ఫిబ్రవరి 22 నుంచి 26 వరకు జరగనున్నట్లు ఎండోమెంట్ అధికారి ప్రసాద్, ఆలయ పూజారి వెంకటేశ్వర చార్యులు తెలిపారు.ఆదివారం గ్రామస్తుల సమక్షంలో బ్రహ్మోత్సవాల నిర్వహణ కార్యక్రమం గురించి సమావేశం ఏర్పాటు చేశారు.ఆలయ భూముల సాగు చేసుకుంటున్న కౌలు రైతులు సకాలంలో కౌలు చెల్లించాలన్నారు. గ్రామస్తుల అందరి సహకారంతో స్వామివారి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయగలరని కోరారు.ఈ కార్యక్రమంలో ఈవో ప్రసాద్,ఆలయ పూజారి వెంకటేశ్వర చార్యులు, తిరుపతయ్యహన్మంతు, వెంకటేష్, పెంటయ్య, శ్రీను,కేశవులు, హన్మయ్య, లాలయ్య తదితరులు పాల్గొన్నారు.

నూతన ఎస్సైకి ఘన సన్మానం



నవతెలంగాణ - రాజాపూర్

రాజాపూర్ మండలంలో నూతనంగా చార్జిషీట్ తీసుకున్న ఎస్సై కె రవిని కొత్రతండా గ్రామపంచాయతీ నుంచి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. అనంతరం ఎస్సై సందేశం ఇస్తూ మీ ఊరిలో ఎవరైనా మద్యం అమ్మకాలు చేస్తున్నచో ఫిర్యాదు చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో కొత్ర తండా మాజీ సర్పంచ్ హన్య నాయక్, రిపోర్టర్ చందర్, మరియు సేవ్య నాయక్, తార్య నాయక్, నరసింహ, సురేష్, పాల్గొన్నారు.

యువకుడు అదృశ్యం కేసు నమోదు

నవతెలంగాణ-గండీడ్

యువకుడు అదృశ్యమైన ఘటన మండల పరిధిలోని చిన్నవార్వాల్ గ్రామంలో ఆదివారం చోటుచేసుకుంది.పోలీసులు తెలిపిన కథనం ప్రకారం గ్రామానికి చెందిన చాకలి సతీష్ 26సం.లు హైదరాబాద్ హాస్టల్లో ఉండి చదువుకునేవాడు. గత నెల సంక్రాంతి పండుగ అనంతరం19వ తేదీన హాస్టల్ కి వెళ్లాడని,ఫిబ్రవరి 2న తనఅక్క ఫోన్ కు జీవితంపై విరక్తి వచ్చింది. తాను వెళ్ళిపోతానని మెసేజ్ చేసినాడని,తెలిసిన వాళ్లతో వెతికించిన ఆచూకీ లభించలేదని తండ్రి చాకలి రాములు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై సురేష్ తెలిపారు.

మైనారిటీల సంక్షేమానికి కృషి చేస్తా: ఎమ్మెల్యే



మహబూబ్‌నగర్ :మైనారిటీల సంక్షేమానికి కృషి చేస్తానని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం యునైటెడ్ ముస్లిం ఆర్గనైజేషన్ మహబూబ్ నగర్ వారి ఆధ్వర్యంలో, బజమె కహకషా హాల్ లో జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. గత పది సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్రం అంతా నిర్లక్ష్యానికి గురైందన్నారు.అన్ని వ్యవస్థలు కూడా అస్తవ్యస్తంగా తయారైనవి అని, ప్రజా సంక్షేమం, అభివృద్ధి మూలన పడ్డాయి అని ఆర్థిక వ్యవస్థ ను నాశనం చేసారని, ఆయన మండి పడ్డారు. ఇప్పుడు ప్రజలకోసం పనిచేసే ప్రజా ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రం లో ఉందన్నారు.అందులో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్య శ్రీ పది లక్షల వరకు అమలు చేస్తూ నిర్ణయం తీసుకోవడం జరిగింది.త్వరలో సిలిండర్ 500/- రూపాయలకు అమలు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన చెప్పారు. ఉర్దూ ఏర్పాటు కోసం కృషి చేస్తానని చేప్పారు. స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటు గురించి రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డితో మాట్లాడడం జరిగిందన్నారు. ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు గురించి రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొని వెళ్ళడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి కూడా సానుకూలంగా స్పందించారని ఆయన చెప్పారు.అనంతరం యు నైటెడ్ ముస్లిం ఆర్గనైజేషన్, మహబూబ్ నగర్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేని ఘనంగా సన్మాని ంచారు. కార్యక్రమంలో రెహమాన్ సూఫీ, ఎం.ఎ రహె మాన్, హలీం బాబర్, అబ్దుల్ రెహమాన్, యూసుఫ్ ఆసామి, ఖాలిద్ మజీద్, హనీఫ్ అలీం, సిరాజ్ ఖాద్రీ, అబ్దుల్ రజాక్, రహెమత్ కాస్మిక్, లక్ష్మణ్ యాదవ్, ఫయాజ్ , సుధాకర్ రెడ్డి, అవేజ్, మీర్ షోయబ్, రహెమాన్ సోఫి, కైసర్ మౌలానా, జహీర్ ,షకీల్ అహ్మద్, అజీ సలీం తదితరులు పాల్గొన్నారు.

16న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ మోడీ వైఫల్యాలపై కేంద్ర కార్మిక సంఘాలు చేపట్టిన దేశవ్యాప్త సమ్మెలో కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి విజ్ఞప్తి చేశారు. ఆదివారం సీఐటీయూ కార్యాలయంలో సమ్మె గోడ పత్రికను విడుదల చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వ కార్పోరేట్ మతతత్వ విధానాలను ప్రతిఘటించాలని, మోడీ వైఫల్యాలపై చార్జిసీటు ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర కార్మిక సంఘాలు అయినా సిఐటియు, ఐ ఎన్ టి యు సి, ఏఐటియుసి, ఐఎఫ్‌టియు, హెచ్ఎంఎస్, టిఎన్టియుసి, టిఎన్టియుసి, ఏఐడిఈ ఎఫ్, బ్యాంకు, ఇన్సూరెన్స్ సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్ కే యం) తదితర కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపు ప్రకారం ఫిబ్రవరి 16వ తారీకు దేశవ్యాప్తంగా జరుగు సార్వత్రిక సమ్మెను అన్ని రంగాల కార్మికులు వ్యవసాయ కూలీలు రైతులు సమ్మెను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రధానంగా కనీస వేతనం రూ. 26,000 అమలుపరచాలన్నారు.2021 లో విడుదల చేసిన కనీస వేతనాల జీవోలను వెంటనే గజిట్ చేసి అమలు చేయాలన్నారు. కనీస పెన్షన్ పదివేలకు పెంచాలన్నారు. అన్ని రకాల ఆహార వస్తువులపై జీఎస్టీని ఎత్తివేయాలన్నారు. రైతులకు కనీస మద్దతు ధర అమలు చేయాలని ఫిబ్రవరి 16న జరిగే సమ్మెను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కోశాధికారి బి చంద్రకాంత్, పట్టణ నాయకులు రాజ్ కుమార్, భరత్ ,బుర్రి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
2
వనపర్తి
సోమవారం | ఫిబ్రవరి 05, 2024 | www.navatelangana.com

అవినీతి వలలో ఎస్సై కానిస్టేబుల్



నవ తెలంగాణ మహమ్మదాబాద్

ఒక కేసు విషయంలో లంచం తీసుకుంటూ మహమ్మదాబాద్ ఎస్ఐ సురేష్ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డాడు. వివరాల్లోకి వెళితే మహబూబ్నగర్ జిల్లా మహమ్మదాబాద్ మండల ఎస్సై గా విధులు నిర్వహిస్తున్న ఎస్సై సురేష్ ఒక కేసు విషయంలో 50వేల రూపాయలు డిమాండ్ చేశాడు.గండీడ్ మండల పరిధిలో పగిడ్యాల్ గ్రామానికి చెందిన కృష్ణారెడ్డి కొడుకు కేసు విషయంలో 50వేల రూపాయలు ఇస్తానని ఒప్పుకున్నాడు.జనవరిలో 30 వేల రూపాయలు ఇచ్చాడు 20వేల రూపాయల కోసం నిత్యం వేధిస్తూ ఉండడంతో కృష్ణారెడ్డి ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. ఆదివారం డబ్బులు తీసుకొని పోలీస్ స్టేషన్ కు వెళ్లిన కృష్ణారెడ్డి రైటర్ ఇస్మాయిల్ ఇవ్వడానికి వెళ్లగా పక్కనే ఉన్న జిరాక్స్ సెంటర్ లో మూస అనే వ్యక్తికి ఇవ్వమని సూచించాడు. జిరాక్స్ సెంటర్లో 20వేల రూపాయలు ఇస్తుండగా ఏసీబీ డిఎస్పి కృష్ణ గౌడ్, ఎస్సై లింగస్వామి,సిబ్బంది ఆధ్వర్యంలో రెడ్ హ్యాండ్ గా పట్టుకొని కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

నీటి గుంటలో పడి బాలిక మృతి

నవతెలంగాణ- ధరూర్



కేటీ దొడ్డి నీటి గుంటలో పడి బాలిక మృతి చెందిన సంఘటన కేటి దొడ్డి మండలం చింతలకుంట గ్రామంలో ఆదివారం చోటు చేసుకుంది. గ్రామస్థుల కథనం ప్రకారం చింతలకుంట గ్రామానికి చెందిన కుర్వ రాజు ప్రథమ పుత్రిక బాలిక 8 ప్రాథమిక పాఠశాలలో తరగతి చదువుతుంది. ఆదివారం సెలవు దినం సందర్భంగా పొలానికి తన తల్లిదండ్రుల వెంట వెళ్ళింది. పొలంలో ఉన్న నీటి గుంతలోకి వెళ్లిన బాలిక ప్రమాదవశాత్తు నీటి గుంతలో పడి మృతి చెందింది. బాలిక మృతితో తల్లిదండ్రుల రోదనలు మిన్నంటాయి. ఈ ఘటనపై మండల ఎస్సై శ్రీనివాస్ రావు ను వివరణ కోరగా మాకు ఎలాంటి సమాచారం అందలేదని తెలియజేశారు.

దొంగతనం కేసులో వ్యక్తి అరెస్టు

నవతెలంగాణ -ఆత్మకూర్



గత నెల 23వ తేదీన ఆత్మకూరులోని అయ్యప్ప కాలనీ లోని బిలకంటి జనార్ధన్ గారి ఇంటికి తాళం వేసి ఉండగా ఇంట్లో దొంగతనానికి పాల్పడి లాకర్ లో ఉన్న 60 వేల రూపాయల నగదును దొంగిలించిన అంతర్రాష్ట్ర దొంగ అయినా షేక్ ఖాజా పీర్ ఫక్రుద్దీన్ వయసు 36 సంవత్సరాలు , గ్రామం ధర్మవరం టౌన్, సత్యసాయి జిల్లా, ఆంధ్ర ప్రదేశ్ కి చెందిన వ్యక్తిని ఈరోజు ఆత్మకూరు బస్టాండ్ లో ఉదయం 11 గంటలకు అనుమానస్పదంగా తిరుగుతుండగా పట్టుకొని విచారించగా తాను గత నెలలో చేసిన దొంగతనం వివరాలు వెల్లడించీరు. నిందితుని వద్దనుండి రూపాయలు రెండు వేలు స్వాధీనం పరచుకొని నిందితుని రిమాండ్ నిమిత్తం ఆత్మకూరులోని మొదటి తరగతి జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ గారి ముందు హాజరు పరచగా మెజిస్ట్రేట్ గారు నిందితునికి 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించడం జరిగింది.నిందితునిపై గతంలో అనంతపురం జిల్లాలో మరియు కొత్తకోట లో కూడా దొంగతనం కేసులు ఉన్నాయి. ఆత్మకూరు ఎస్ఐ వి. నరేందర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ఆపదలో ఉన్నవారికి ఆపద్బాంధవుడు అనిల్ రెడ్డి..

- కాంగ్రెస్ మండల నాయకులు

నవతెలంగాణ - ఊరుకొండ

ఆపదలో ఉన్న బడుగు బలహీన వర్గాల పేద ప్రజలకు ఆపద్బాంధవుడు తలసాని అనిల్ రెడ్డి (టీఏఆర్) అని కాంగ్రెస్ మండల నాయకులు, యువ నాయకులు అన్నారు. ఆదివారం ఊరుకొండ మండలం దిగబోయినపల్లి గ్రామానికి చెందిన బూరముని కృష్ణయ్య(45) రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఈ విషయాన్ని కాంగ్రెస్ నాయకుల ద్వారా తెలుసుకున్న జకినాలపల్లి మాజీ సర్పంచ్ తలసాని అనిల్ రెడ్డి తక్షణమే స్పందించి బాధిత కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని చేస్తూ 5వేల ఆర్థిక సాయం అందజేశారు. మండలంలోని రాంరెడ్డిపల్లి గ్రామానికి చెందిన జిల్లెల్ల జనార్ధన్ రెడ్డి అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న తలసాని అనిల్ రెడ్డి బాధిత కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ 5వేల ఆర్థిక సాయం అందజేశారు. అదేవిధంగా ఊరుకొండ మండల పరిధిలోని ఊరుకొండ పేట గ్రామానికి చెందిన తిరుమణి రవి గౌడ్ (38) అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న తలసాని అనిల్ రెడ్డి 5వేలు, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు రవీందర్ గౌడ్ 2వేలు, ప్రవీణ్ రెడ్డి వెయ్యి రూపాయలు బాదిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఊరుకొండ మండల పరిధిలోని ముచ్చర్లపల్లి గ్రామానికి చెందిన కొట్ర జంగయ్య (50) అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. విషయం తెలుసుకున్న అనిల్ రెడ్డి 5వేలు, కుడుముల తిరుపతిరెడ్డి 5వేలు, మాజీ ఉపసర్పంచ్ శ్రీకాంత్ రెడ్డి 50కేజీల బియ్యం బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు సుధాకర్ రెడ్డి, గోపాల్ రెడ్డి, దార జంగయ్య, రాధాకృష్ణ, చెన్నయ్య, శ్రీనివాస్ యాదవ్, జంగారెడ్డి, శ్రీనివాసులు, ప్రవీణ్ రెడ్డి, ఆంజనేయులు, శ్రీకాంత్, శేఖరా చారి, రామ్ రెడ్డి, అంజిరెడ్డి, మల్లేష్, సందీప్, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిలో ఉపసర్పంచుల సేవలు ఎనలేనివి

- ఉపసర్పంచ్ల మండల అధ్యక్షులు మనివర్ధన్

నవతెలంగాణ - మదనాపురం

గ్రామాల అభివృద్ధిలో ఉప సర్పంచుల సేవలు ఎనలేనివని ఆ సంఘం మండల అధ్యక్షులు మండ్ల మనివర్ధన్ అన్నారు.ఆదివారం మదనాపురం మండలంలోని దుప్పల్లి గ్రామంలో ఆయన విలేఖరులతో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత మొదటి ఉపసర్పంచులుగా కొనసాగమన్నారు.ప్రజలు ఆశీర్వదించి వార్డ్ సభ్యులుగా గెలిపిస్తే అందరి సహకారంతో సర్పంచులు,పంచాయితీ కార్యదర్శులతో కలిసి గ్రామాల సాధికారతకు ముందున్నట్లు వెల్లడించారు.చెక్ పవర్లు ఉన్నా... నిధులతో పనులు చేసిన తరువాత తీర్మానాలతో సంతకాలు పెట్టి సహాయసహకారాలు తోటి ప్రజాప్రతినిదులకు అందించామన్నారు.మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి చొరవ,మండల అధికారులు,నాయకుల అండదండలు కూడా ఉండటం హర్షణీయమన్నారు.పదవుల విరమణ పొందినా సరే ప్రజల ఆకాంక్ష కోసం గ్రామాలలో సేవలందిస్తూ అందరికి పూర్తి సహకారాలు కల్పిస్తామని విజ్ఞప్తి చేశారు.

కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు..



నవతెలంగాణ - ఊరుకొండ

నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండల పరిధిలోని ఊరుకొండపేట శ్రీపబ్బతి బ్రహ్మోత్సాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం పంచ సూక్తములతో పూజలు, సహస్ర నామార్చన, అర్చనలు, అభిషేకాలు, సత్యనారాయణ స్వామి వ్రతాల తో పాటు.. ఆంజనేయ స్వామి వారికి రాత్రి గజ వాహన సేవ, భజన మండలి ఆధ్వర్యంలో భజన కీర్తనలు, ప్రదోష పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ఈఓ సత్య చంద్రారెడ్డి, దేవాలయ ఉత్సవ కమిటీ సభ్యులు,దేవాలయ సిబ్బంది, అర్చకులు, శివ స్వాములు, భక్తులు, ,పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్యే రాక..

నవతెలంగాణ- ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం నేడు మధ్యాహ్నం కళ్యాణ లక్ష్మి ,షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ నిమిత్తం మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి వస్తున్నట్లు ఆత్మకూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పరమేష్, పట్టణ అధ్యక్షులు నల్లగొండ శ్రీనివాసులు, మాజీ అధ్యక్షులు రహమతుల్లా ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కావున మండలంలోని వివిధ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు హాజరు కావాలని ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

నూతన ఎస్సైకి ఘన సన్మానం

నవతెలంగాణ -పెబ్బేరు

నూతనంగా పెబ్బేరు మండలానికి బదిలీపై వచ్చిన ఎస్సై హరిప్రసాద్ రెడ్డిని ఆదివారం పోలీస్ స్టేషన్ లో మండల కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా,,పూలమాలలతో సత్కరించారు. అనంతరం మాట్లాడుతూ శాంతి భద్రతల విషయం లో రాజకీయాల కలితంగా పోలీస్ లకు సహకరించి, శాంతి భద్రతలు నెలకొల్పాలని కోరారు. ఈ కార్యక్రమం వనపర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్, మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్, నాయకులు,కౌన్సిలర్ అశ్విని సత్యానరాయణ, జిల్లా సెల్ నాయ కులు సర్వేష్,శేషన్న నాయుడు, టౌన్ ఉపాధ్యక్షులు సునీల్,జిల్లా బీసీ సెల్ నాయకులు రాములు యాదవ్,రాములు, రంగన్న యాదవ్,మండల బీసీ సెల్ అధ్యక్షులు వెంకట్ రత్నం నాయుడు,నర్సింహా నాయుడు, వేణుగోపాల్, నరసింహనాయుడు, గంధం రాముడు,రామన్ గౌడ్,గుడిసె రమేష్, దినాగరాజు, చంటి,రాము,బాలగౌడ్,తరులు పాల్గొన్నారు.

కార్పొరేట్లకు కట్టబెడుతున్న కేంద్ర బడ్జెట్

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జబ్బర్



నవతెలంగాణ- వీపనగండ్ల

కార్పొరేట్లకు కట్టబెడుతున్న కేంద్ర బడ్జెట్ అని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి ,జబ్బార్ అన్నారు. మండల కేంద్రంలోని సీపీఐ(ఎం) కార్యాలయంలో సీపీఐ(ఎం) మండల కమిటీ సమావేశం మండల కార్యదర్శి వర్గ సభ్యులు మురళి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి, జబ్బర్ హాజరై మాట్లాడుతూ 2024 , 25 కేంద్ర బడ్జెట్లో వ్యవసాయ రంగానికి 2 ,2 2 ,281 కోట్లు కేటాయించినట్లు ప్రకటించినప్పటికీ వాస్తవంగా కేటాయించింది 1 ,17 528 ,79 కోట్లు మాత్రమే వ్యవసాయ రంగా అభివృద్ధికి నిధులు, మౌలిక వసతులు కల్పిస్తామని ఆర్థిక మంత్రి పదే పదే బడ్జెట్ ఉపన్యాసంలో చెప్పిన, వాస్తవ బడ్జెట్లో అందుకు సంబంధించిన కేటాయింపులు చేయకపోగా, కార్పొరేట్లకు వ్యవసాయ రంగాన్ని కట్టబెట్టేందుకు పూనుకుంటుందని విమర్శించారు. దేశం బాగుకు పేదలు, యువకులు మహిళలు, రైతులు మాత్రమే కీలకమని చెబుతూ, రైతులకు అనేక లాభాలు రాయితీలు కల్పించినట్లు ప్రకటించారు. పీఎం కిసాన్ నిధికి 11.8 కోట్ల మందికి సంవత్సరానికి 6000 రూపాయల చొప్పున ఇస్తున్నట్లు బడ్జెట్లో చెప్పారు . దేశంలో 14, 75 కోట్ల మంది రైతులు ఉండగా వాస్తవంగా కిసాన్ సమ్మన్ పథకం 8 కోట్ల మందికి మాత్రమే పంపిణీ జరుగుతుందన్నారు. చిన్న సన్న కారు రైతులను నిర్లక్ష్యం చేయడం జరుగుతుందన్నారు . ఫసల్ బీమా న 4 కోట్ల మందికి ఉపయోగపడుతుందని ప్రకటించారు వాస్తవానికి 2, 85 కోట్ల మందికి మాత్రమే ఫసల్ బీమా క్లైమ్ లు వస్తున్నాయన్నారు .అవి కూడా జరిగిన 25 శాతానికి మించడం లేదన్నారు. ప్రీమియంతో ఇన్సూరెన్స్ కంపెనీలు వేలకోట్లు లాభాలు ఆర్జించడాన్ని గమనించి తెలంగాణతో సహా 8 రాష్ట్రాలు ఫసల్ బీమా నుండి 2000 సంవత్సరంలోనే బయటికి వచ్చాయన్నారు. దేశాన్ని వ్యవసాయ దిగుమతులకు కేంద్రంగా తయారు చేస్తూ వ్యవసాయ ఉత్పత్తులపై కార్పొరేట్ సంస్థలకు ఆదిపత్యం కలిగే విధంగా నిధులు తగ్గిస్తున్నారన్నారు. గతంలో ఉపసంహరించుకున్న మూడు నల్ల చట్టాలను మరో కోణంలో అమలు జరపడాన్ని సీపీఐ(ఎం) తీవ్రంగా ఖండిస్తుందన్నారు. తక్షణమే రుణాల మాఫీ తో పాటు, కనీస మద్దతు ధరలను, శాస్త్రీయంగా నిర్ణయించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశం లో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బాల్ రెడ్డి, మండల కార్యదర్శి వర్గ సభ్యులు మహబూబ్ పాషా, మురళి మండల కమిటీ సభ్యులు బాల గౌడ్, సిహెచ్ వెంకటయ్య, ఆశన్న, ఈశ్వర్, వి, కృష్ణయ్య నిరంజన్ ,ఖాజా హుస్సేన్, రవి ప్రసాద్, రాముడు, ముత్యాలు, నవీన్, వెంకటేశ్వర్ల గౌడ్, పాల్గొన్నారు .

ఫిబ్రవరి 16న గ్రామీణ బందు

- వనపర్తి జిల్లా రైతు సంఘం ప్రధాన కార్యదర్శి పరమేశ్వర చారి





నవతెలంగాణ -వనపర్తి

కేంద్ర బిజెపి ప్రభుత్వం రైతు, కార్మిక, ప్రజా, వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా తీసుకున్న నిర్ణయాలకు తప్పుపడుతూ ఫిబ్రవరి 16న జరిగే గ్రామీణ బందును జయప్రదం చేయాలని వనపర్తి జిల్లా రైతు సంఘం ప్రధాన కార్యదర్శి పరమేశ్వర చారి అన్నారు. వనపర్తి జిల్లా పరిధిలోని రాజనగరం వడ్డె గెరిలో ఇంటింటికి కరపత్రాలు ఆదివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్లో వ్యవసాయ రంగానికి. 2.22.281 కోట్లు కేటాయించినట్లు ప్రకటించినప్పటికీ వాస్తవంగా కేటాయించింది 1.17.529 కోట్లు మాత్రమే వ్యవసాయ రంగా అభివృద్ధికి నిధులు, మౌలిక వసతులు కల్పిస్తున్నామని ఆర్థిక మంత్రి పదేపదే బడ్జెట్ ఉపన్యాసంలో చెప్పారన్నారు. వాస బడ్జెట్లో అందుకు సంబంధించిన కేటా యింపులు చేయకపోగా కార్పొరేట్లకు వ్యవసాయ రంగాన్ని కట్టబెట్టెందుకు పూనుకున్నదన్నారు. దేశం బాగుండాలంటే రైతులు, యువకులు, పేదలు, మహిళలు మాత్రమే కీలకమన్నారు. రైతులకు స్వామి నాథన్ కమిటీ సిఫార్సు ప్రకారం రైతులు పెట్టిన పెట్టుబడికి అదనంగా 50% కలిపి మద్దతు ధర గ్యారెంటీ చట్టం అమలు చేయాలన్నారు. కానీ కేంద్ర బీజేపీ ప్రభుత్వం రైతులకు వ్యతిరేకంగా తీసుకు వచ్చిన చట్టాలను వెనక్కి తీసుకోవాలని సుమారు 14 నెలలపాటు ఎండనక వాననక చలికి వణుకుతూ సుమారు 670 మంది రైతులు చనిపోయారన్నారు. రైతులకు నష్టం కలిగించే చట్టాలను వెనక్కి తీసుకునే వరకు వెనక్కి తగ్గేది లేదని రైతులు నిరసన చేస్తున్న క్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రైతులకు నష్టం కలిగించే చట్టాలను వెనక్కి తీసుకుంటామని మాట ఇచ్చారని గుర్తు చేశారు. కానీ నేటి వరకు అమలు చేయలేదన్నారు. ఇప్పటికైనా తక్షణమే మూడు నల్ల చట్టాలను వెనక్కి తీసుకుంటున్నట్టు పార్లమెంట్లో ప్రకటన చేయాలని, కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ సంస్థల్లో ఖాళీలన్నీ భర్తీ చేయాలన్నారు. నిత్యవసర వస్తువుల ధరలను అరికట్టాలని, నిత్యావసరాలపై జీఎస్టీ ని ఉపసంహరించాలన్నారు. పెట్రోల్ డీజిల్ కిరోసిన్ వంట గ్యాసులపై కేంద్రం ఎక్సైజ్ సుంకం తగ్గించాలన్నారు. ఇల్లు లేని వారందరికీ గృహ వసతి కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యాదగిరి, రాములు, బాలయ్య, సాలమ్మ, లలిత, బాలమ్మ పాల్గొన్నారు

ఆత్మకూరు : అమర చింత పట్టణంలో ఆదివారం ఫిబ్రవరి 16న కార్మిక ప్రదర్శన గ్రామీణ బందును జయప్రదం చేయాలని, ఆదివారం నాడు అమరచింత కార్యాలయం నందు తెలంగాణ రైతు సంఘము, తెలంగాణ ప్రగతి శీలా రైతు సంఘము, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘము ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం జిల్లా సహాయ కార్యదర్శి రమేష్ అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా జిల్లా నాయకులు బుచ్చన్న, జిల్లా కార్యదర్శి.ప్రసాద్, జిల్లా నాయకులు.భాస్కర్, రైతు సంఘము జిల్లా నాయకులు అమరచింత మున్సిపల్ వైస్ చైర్మన్ గోపి, జిల్లా ఉపాధ్యక్షులు వెంకటేష్, రైతు సంఘము జిల్లా నాయకులు రాజన్న, వ్య.కా.సా. జిల్లా ఉపాధ్యక్షులు . అజయ్, లు మాట్లాడుతూలి బిజెపి ప్రభుత్వ ఉద్యోగ కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకించాలన్నారు. కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ విధానం రద్దుచేసి కార్మికులందరికీ పర్మినెంట్ చేయాలని, కనీస వేతనాలు 26,000 నిర్ణయించాలని, నాలుగు లేబర్ కో డ్స్ ను రద్దు చేయాలని, ఫిబ్రవరి 16న దేశవ్యాప్త కార్మికుల సమ్మె గ్రామీణ బందును జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో, జిల్లా నాయకులు, వెంకటేష్, రమేష్, .నాయకులు శ్యాంసుందర్, వ్య కా.సా. నాయకులు బేక్యం కుర్మన్న , నిశాంత్ తది తరులు పాల్గొన్నారు.

రోడ్డు భద్రత నియమాలు పాటించాలి : సిఐఎస్ఐ

నవతెలంగాణ- ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణంలో ఆదివారం రోడ్డు భద్రతా వారోత్సవాలు లలో భాగంగా ఈరోజు ఆత్మకూరు సిఐ శివకుమార్ గారు మరియు ఆత్మకూరు ఎస్సై నరేందర్ వారి స్టాఫ్ ఆధ్వర్యంలో కొత్తకోట వై జంక్షన్ దగ్గర వాహనదారులకు రోడ్డు భద్రత కి సంబంధించిన నియమ నిబంధనలు జాగ్రత్తలు పాటించవలసిందిగా అవగాహన కార్యక్రమం చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఈ క్రింది సూచనలు ఇవ్వడం జరిగింది. వాహనదారులకు మద్యం సేవించి వాహనం నడపరాదని,బైక్ నడిపేటప్పుడు హెల్మెట్ ధరించాలి,వాహనం నడిపేటప్పుడు సీటు బెల్ట్ పెట్టుకోవాలి,వాహనం నడిపేటప్పుడు మొబైల్ వాడరాదుమైనర్లు వాహనం నడపకుండా జాగ్రత్తలు వహిం చాలని. వాహనాలను వేగంగా నడపరాదని అతివేగం ప్రమాదకరమని వాహన దారులు తప్పనిసరిగా వాహనానికి సంబంధించిన ధ్రువపత్రాలు డ్రైవింగ్ లైసెన్స్లు తప్పనిసరిగా ఉండే విధంగా చూసుకోవాలని సూచించారు.

ప్రమాదవశాత్తు బైక్ పై అదుపుతప్పి వ్యక్తి మృతి

నవతెలంగాణ వీపనగండ్ల.

ప్రమాదవశాత్తు బైక్ పై నుంచి అదుపుతప్పి వ్యక్తి బీమా కాలువలో మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం వీపనగండ్ల గ్రామానికి చెందిన మునిగొండ సంజీవ వయసు 38 చిన్నంబావి మండలంలోని పెద్ద దగడ గ్రామంలో గత కొన్ని నెలల నుంచి అక్కడే స్థిర నివాసం ఉంటూ ఆర్ఎంపీ డాక్టర్ గా విధులు నిర్వహించడం జరుగుతుంది. ఆదివారం రోజు వీపనగండ్ల లో ఉన్న తల్లిదండ్రులను పలకరించి యోగక్షేమాలు అడిగి తెలుసుకుని తిరిగి పెద్ద దగడకు బైక్ పై వెళ్లే సందర్భంలో గ్రామ శివారులో ఉన్న ఊర చెరువు పక్కన ఉండే బీమా కాలువలో బైక్ పై నుండి అదుపుతప్పి ప్రమాదవశాత్తు పడి మృతి చెందడం జరిగింది. మృతుడికి దివ్యాంగురాలు అయిన భార్య నిర్మల , సంతానం లేకపోవడంతో ఒక పాపను దత్తత తీసు కొని ఉండడం, గ్రామంలో విషాదచాలు అలముకున్నాయి. సంఘటన స్థలా నికి చేరుకొని కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం వనపర్తి ఏరియా ఆసుపత్రికి తరలించారు. తరలించారు.

కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టి బడ్జెట్ : ఏఐకేఎస్



ఆత్మకూరు : ,ప్రభుత్వ రంగాన్ని కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టే కేంద్ర బడ్జెట్ ఉన్నదని ఆధ్వర్యంలో కేంద్ర బడ్జెట్ కు వ్యతిరేకంగా అమరచింత మండలంలోని పామ్ రెడ్డి పల్లి గ్రామంలో నిరసన చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వెంకటేష్ మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా రైతు వ్యతిరేక బడ్జెటును నిరాసిస్తూ 2024. 25 బడ్జెట్లో ఆర్థిక మంత్రి పదేపదే మాట్లాడుతూ వ్యవసాయ రంగానికి మేలు చేకూర్చే బడ్జెట్ అని మాట్లాడుతున్నారు కానీ పార్లమెంటులో2. 22వేల 251 కోట్ల బడ్జెట్ కేటా యించడం జరిగింది కానీ వాస్తవంగా 1 లక్ష 17528 కోట్లు ఇచ్చింది దీనికిగాను దేశంలో 14.75 కోట్ల మంది రైతులు వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారు రైతులు పండించినటువంటి పంటలకు గిట్టుబాటు ధరలు ఇవ్వకుండా ప్రతి ఏటా 4 లక్షల కోట్ల రూపాయలు నష్టపోతున్నారు రైతులు కావున కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని బలపరిచే విధంగా బడ్జెట్ ఉండాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం మండల నాయకులు రాజు, మోహన్, శంకర్, మాసన్న ,శివకుమార్ ,అశోక్ ,రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

నిరుపయోగంగా జీపీ భవనం

- నిధులు లేక నిరుపయోగంగా..
- మూడు సంవత్సరాల నుండి ఇదే తంతు.
- పంచాయతీ భవనాలు నిర్మించాలి :గ్రామస్తులు



నవతెలంగాణ- బాలానగర్

తెలంగాణ టిఆర్ఎస్ ప్రభుత్వంలో గత రెండు సంవత్సరాల కిందట మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి కూలడానికి ఉన్న పంచాయతీ భవనాల స్థానంలో కొత్త పంచాయతీ భవనాలు నిర్మించాలని ఆయా గ్రామాలలో పంచాయతీ భవనాల కోసం నిధులు కేటాయించారు .ప్రభుత్వ ఆదేశాల మేరకు భవనాలకు నిధులు సరిపోకపోవడంతో అర్ధాంతంగానే ఆగిపోయాయి రాజాపూర్ మండల పరిధిలోని ఈద్గానిపల్లి. అగ్రహారం పొట్లపల్లి పలు గ్రామాలలో నిధులు లేక అర్ధాంతంగా మిగిలిపోయాయి మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు పంచాయతీ భవనాలు పూర్తి చేయాలని ఆదేశించినప్పటికీ కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం వలన నిలిచిపోయాయి ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అన్న పూర్తి చేస్తారో లేదో అన్న సంక్షిప్తంలో పలువురు అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు 20 లక్షల రూపాయలు భవనం కోసం కేటాయించారు 20 లక్షల రూపాయలు సరిపోకపోవడంతో పనులన్నీ నిలిచిపోయినట్లు తెలిసింది ఈ ప్రభుత్వంలోనైనా నిధులు కేటాయిస్తే పూర్తి చేయొచ్చని స్థానికులు అంటున్నారు.

క్రికెట్ టోర్నీలో వెల్దండ జట్టు విజయం



నవ తెలంగాణ- వెల్దండ

కల్వకుర్తి డివిజన్ లెవెల్ క్రికెట్ టోర్నమెంట్ లో వెల్దండ మండల పంచాయితి కార్యదర్శుల జట్టు ఫైనల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి సిరీసును కైవసం చేసుకుంది. టోర్నమెంట్లో గెలుపొందిన వెల్దండ మండల కార్యదర్శుల జట్టు కు శ్రీనివాసులు షీల్డ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో విజయ భాస్కర్, కార్యదర్శులు ఫయాజ్, గిరి, శ్రావణ్, శ్రీను, సురేందర్, మురహరి, అల్తాఫ్, మల్లేష్, బాలు తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ముగిసిన గురుకుల పరీక్షలు



నవతెలంగాణ - మదనాపురం

మదనాపురం మండలంలోని సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో ఆదివారం నిర్వహించిన సిఓఈ పరీక్ష ప్రశాంతంగా ముగిసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ జీఎస్ రవీందర్ తెలిపారు.సెంటర్ లో 432 విద్యార్థులకు గాను 423 మంది విద్యార్థులు హజరైనట్లు వెల్లడించారు.మిగతా తొమ్మిది మంది గైర్హాజరు అయినట్లు సూచించారు.అదేవిదంగా వనపర్తి జిల్లాలోని ఆయా గురుకులాల్లో సిఓఈ పరీక్షను విద్యార్థులు రాశారన్నారు.మంచినీటి వసతి,మెడికల్ కిట్లను అందుబాటులో ఉంచి ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా జాగ్రత్తలను గురుకుల సిబ్బంది తీసుకున్నారన్నారు.సహకరించిన ప్రతి ఒక్కరికీ ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

ఘనంగా రేడియంట్ పాఠశాల వార్షికోత్సవం



నవతెలంగాణ వనపర్తి

వనపర్తి జిల్లా కేంద్రానికి సమీపంలోని తిరుమలయగుట్ట రేడియంట్ ఉన్నత పాఠశాల వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వనపర్తి రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ పి జలంధర్ రెడ్డి గారు, మాణిక్యం, కొండన్న, పాఠశాల ప్రిన్సిపల షణ్ముఖి పాఠశాల కరస్పాండెంట్ జీ కౌసల్య, పాఠశాల డైరెక్టర్స్ జి భాస్కర్ డి. రాములు కే.తిరుపతి రెడ్డి పాల్గొన్నారు. విద్యార్థులు చేసినటువంటి సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయని విద్యార్థుల చదువు యొక్క బాధ్యత ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులపై కూడా ఉంటుందని తల్లిదండ్రులు తమ పిల్లలను నిత్యం గమనిస్తూ ఉండాలని ముఖ్య అతిథులుగా హాజరైన వనపర్తి రూరల్ ఎస్సై పి. జలంధర్ రెడ్డి గారు పేర్కొని పాఠశాల అందిస్తున్న సేవలను కొనియాడారు.

నేటి నుండి పంచాయతీలకు స్పెషల్ అధికారులు.

నవతెలంగాణ- బాలానగర్



జనవరి 31 నుండి సర్పంచుల పదవీకాలం ముగియడంతో సోమవారం నుండి మండల సర్వసభ్య సమావేశంలో బాలానగర్ మండలంలో 37 గ్రామపం చాయతీలకు సంబంధించిన కార్యదర్శుల పైన ప్రత్యేక అధికారులు కొలువు తీరనున్నారు. గ్రామాలలో ఎలాంటి సమస్యలు ఉన్న పంచాయతీ కార్యదర్శుల దృష్టికి తెస్తే గ్రామ కార్యదర్శులు ప్రత్యేక అధికారులకు దృష్టికి ఇస్తే వారు వెంటనే సమస్య పరిష్కరించడానికి ప్రత్యేక అధికారులు ఒక్కొక్క అధికారికి నాలుగు గ్రామాల చొప్పున చెప్పనున్నట్లు తెలిసింది .తాసిల్దార్ రెడ్డి సిబ్బంది .ఎంపీడీవో కృష్ణారావుసిబ్బంది .వ్యవసాయ శాఖ ప్రశాంత్ రెడ్డి సిబ్బంది. పశు వైద్యాధికారి రఘురాంస్పెషల్ ఆఫీసర్లుగా ఉండే అవకాశం ఉన్నట్టు తెలిసింది తాగునీరు వీధి దీపాలు పలు సమస్యలను పరిష్కరించేది వాళ్లేనని తెలిసింది.

ప్రశాంతంగా సీఓఈ సెట్-2024 ప్రవేశ పరీక్ష

నవతెలంగాణ-తెలకపల్లి

మండల కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో ఆదివారం నిర్వహించిన సీఓఈ సెట్-2024 ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా జరిగినట్లు గురుకుల బాలికల పాఠశాల, కళాశాల ప్రిన్సిపల్ సాయిలత తెలిపారు. మండల కేంద్రంలో సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో మొత్తం 432 మంది విద్యార్థులకు 419 మంది హాజరైనట్లు వారు తెలిపారు. 13 మంది గైరాజరైనట్లు వారు తెలిపారు. మొత్తం మీద సీఓఈ సెట్ పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించినట్లు తెలిపారు.

అమెరికన్ రెడ్‌క్రాస్ భవనం పరిశీలన



కందనూలు : అమెరికా రెడ్‌క్రాస్ ఆహ్వానం మేరకు జార్జియా పట్టణంలోని రెడ్‌క్రాస్ భవ న్‌కి వెళ్లి రెడ్‌క్రాస్ సొసైటి నాగర్‌కర్నూల్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో గత ఐదేళ్లుగా నిర్వహించిన వివిధ సేవా కార్యక్రమాలను అమెరికన్ రెడ్‌క్రాస్ బృందానికి వివ రించి, ప్రస్తుతం రెడ్‌క్రాస్ భవన నిర్మాణ పనులను వారికి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా అమెరికన్ రెడ్‌క్రాస్ బృందం నాగర్‌క ర్నూల్ రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో అందిస్తున్న సేవలను అభినందిస్తూ వీలైనంత వరకు తమ తరపున ఆర్థిక సహకారం అందించేందుకు కృషి చేస్తామ న్నారని, అమెరికన్ రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో అందిస్తున్న సేవల వివరాలను తెలిపా రని నాగర్‌కర్నూల్ జిల్లా రెడ్‌క్రాస్ సెక్రెటరీ సి.రమేష్ రెడ్డి తెలిపారు.

విజయవంతమైన రక్తదాన శిబిరం



తెలకపల్లి : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆదివారం బ్లడ్ బ్యాంక్ ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి నాగర్‌కర్నూల్ వారిచే మండల కేంద్రానికి చెందిన బోయరాజు ఆధ్వర్యంలో వైద్యులు, సిబ్బంది నిర్వహించిన రక్తదాన శిబిరం విజ యవంతమైనట్లు వైద్యాధికారులు తెలిపారు. 23మంది రక్తదాతలు రక్తం ఇచ్చినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ రెడ్డపాకుల రమేష్, భాషమోని రమేష్, భాషమోని లక్ష్మణ్, అడ్వకేట్ రాము, స్వామి వైద్యాధికారులు రక్త దాతలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



వంగూరు : మండలంలోని గాజర గ్రామానికి చెందిన చింతకుంట్ల నిరం జన్ అనారోగ్యంతో గత ఐదు రోజుల క్రింతం మృతి చెందారు. విషయం తెలు సుకున్న లిటిల్ మాస్టర్ పాఠశాల యజమాని పులిగిల్ల శ్రీపతిరావు అక్కడికి చేరు కొని రూ.5వేల ఆర్థిక సహాయాన్ని అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదలైన వారికి ఆపద వచ్చినట్లయితే నేను ముందుండి నా వంతు సహాయంగా ఆదుకొని వారికి అండగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక మంలో ఉప సర్పంచ్ చింతకుంట్ల సైదులు, నిరంజన్, కాలే మల్లేష్, కోట్ల ఎల్లయ్య, వెంకటయ్య, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మోహియుద్దీన్ జయంతి

కందనూలు : ఎస్టీయూ టీఎస్ భవనం నాగర్‌కర్నూల్‌లో సంఘ ఫౌండ ర్ మగ్దూం మోహియుద్దీన్ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు యం.పర్వత రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గని మాట్లాడుతూ మద్దూం మోహి యోద్దీన్ ఆశయాలను సాధిస్తామని, ఉపాధ్యాయుల సమస్యల సాధనకు, సంక్షే మానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఎస్.మురళి, రాష్ట్ర కార్యదర్శి కే.రమేష్, నాగర్‌కర్నూల్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్.మధుసూదన్ రెడ్డి, కే.సురేష్ బాబు, పెద్దకొత్తపల్లి మండలం అధ్యక్షులు మద్దిలేటి, బిజినపల్లి మండల అధ్యక్షులు బాలస్వామి, జిల్లా నాయకు లు రామేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

మైసమ్మ జాతరకు తగ్గిన భక్తుల రద్దీ

పెద్దకొత్తపల్లి : మండల కేంద్రంలోని నాయనోనిపల్లి శివారులో వెలిసిన మైసమ్మ జాతరకు ఈ ఆదివారం భక్తుల రద్దీ తగ్గింది. కోరిన కోరికలు తీర్చే తల్లిగా పేరుందిన మైసమ్మ దేవతను భక్తులు ఆదివారం దర్శించుకుని మొక్కు లు తీసుకున్నారు. ప్రతి ఆదివారం జరిగే మైసమ్మ జాతరకు నాగర్‌కర్నూల్ , జోగులాంబ గద్వాల, వనపర్తి, మహబూబ్‌నగర్ జిల్లాల నుంచే కాక అచ్చంపేట, కల్వకుర్తి హైదరా బాద్, ఆంధ్ర జిల్లాలైన అలంపూర్, నంద్యాల జిల్లాల నుంచే కాక, తదితర గ్రామాల నుంచి మైసమ్మ దేవతను దర్శించుకొని మొక్కలు తీసు కున్నారు. ఉండి ఆదాయం రూ.60వేలు, భక్తులు 40వేల మంది మైసమ్మ దేవ తను దర్శించుకొని ముక్కులు తీసుకున్నారని మైసమ్మ చైర్మన్ బుడుగు శ్రీనివా సులు, ఈవో రంగారావులు తెలిపారు.

శివశంకర్‌కు జిల్లా ఉత్తమ బీఎస్పీ అవార్డు

తెలకపల్లి : మండల కేంద్రానికి చెందిన బీఎస్పీ మండల అధ్యక్షులు రెడ్డపా కుల శివ శంకర్‌కు ఆదివారం హైదరాబాద్‌లో జరిగిన తెలంగాణ రాష్ట్ర బీఎస్పీ ఈసీ మీటింగ్‌లో బహుజన్ సమాజ్ పార్టీ కేంద్ర సమన్వయకర్త, రాజ్యసభ ఎంపీ రాంజీ గౌతమ్, రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్ చేతుల మీదుగా నాగర్‌కర్నూల్ జిల్లా ఉత్తమ బీఎస్పీ వర్కర్ అవార్డును తెలకపల్లి మం డల బీఎస్పీ అధ్యక్షులు ఆర్‌కే.శివశంకర్ అందుకున్నట్లు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తం గా 34మంది ఈ అవార్డుకు ఎంపికైతే, నాగర్‌కర్నూల్ జిల్లా నుండి తెలకపల్లి మండ ల కేంద్రానికి చెందిన శివశంకర్ ఎన్నిక కావడం గర్వకారణమని జిల్లా ఇన్చార్జ్ లు అంతటి నాగన్న, యూసుఫ్, బండి పృథ్వీరాజ్ అన్నారు.

నాగర్‌కర్నూల్ ఎంపీ టికెట్ మల్లు రవికి ఇవ్వాలి

కొల్లాపూర్ రూరల్ : నాగర్‌కర్నూల్ ఎంపీ టికెట్ మల్లు రవికి ఇవ్వాలని పీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ రంగినేని జగదీశ్వరుడు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాము యాదవ్ అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేక రుల సమావేశంలో వారు మాట్లాడుతూ నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజక వర్గంలో గ్రామ గ్రామాన అభినయ సంబంధాలు ఉన్న నాయకుడు డాక్టర్ మల్లు రవి అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ బలోపేతమై రేవంత్ రెడ్డి సారథ్యం లో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ఏర్పడడానికి కీలక పాత్ర పోషించిన డాక్టర్ మల్లు రవి అని గుర్తు చేశారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కంటే శివన్న, కొల్లాపూర్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మీనుగ పరుశురామ్ నాయుడు, కొల్లాపూర్ టౌన్ అధ్యక్షుడు కాంతారావు, బోడబండ తాండ గ్రామ అధ్యక్షుడు శంకర్, నడిమింటి వెంకటస్వామి, చెన్నయ్య, పాల్గొన్నారు.

కందనూలు : జిల్లా కేంద్రంలో ప్రవేట్ మందిరంలో మాలమహానాడు కమి టీ ఆధ్వర్యంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జెట్టి చిన్న వెంకటేష్ మాట్లాడుతూ ఇప్పుడు రాబోయే పార్లమెంట్ ఎలక్షన్‌లలో నాగర్‌కర్నూల్ ఎంపీ అభ్యర్థిగా మల్లు రవిని బలపర్చాలని కాంగ్రెస్‌ని కోరారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా లో 14మంది ఎమ్మెల్యేల గెలుపు కోసం తిరిగి పని చేసి 12మంది ఎమ్మెల్యేలను గెలుపుంచుకున్నా ఏకైక వ్యక్తి అన్నారు. ఆయన గెలుపుకు మాలమహానాడు సంపూర్ణ మద్దతిస్తుందన్నారు. కార్యక్రమంలో మాలమహానాడు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సంకి కుర్మయ్య, బాలయ్య బలరాం, అశోక్, రాములు, లక్ష్మయ్య, కుర్మయ్య పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలు ఇవ్వాలని ఆస్పత్రి స్వీపర్ల ధర్నా

నవతెలంగాణ- అచ్చంపేట



పట్టణంలోని 100 పడకల ప్రభుత్వ ఆస్పత్రిలో పని చేస్తున్న స్వీపర్లకు గత నాలుగు నెలలుగా వేతనాలు ఇవ్వడం లేదని, వెంటనే పెండింగ్‌లో ఉన్న వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ స్వీపర్లు ఆస్పత్రి ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా నాయకులు మల్లేష్ మాట్లాడుతూ ఆస్ప త్రిలో స్వీపర్లు పస్తులుండి పనులు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్వీపర్లను నియమించుకున్న ఏజెన్సీపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నాలుగు నెలలుగా వేతనాలు ఇవ్వకపోతే ఏమి తిని పనులు చేయాలని మల్లేష్ ప్రశ్నించారు. జిల్లా వైద్య అధికారులు స్పందించి, స్వీపర్లకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. సంబంధించిన ఏజెన్సీ నిర్వాహకుడు స్పందించి రేపటి వరకు స్లీపర్లకు చెల్లించవలసిన వేతనాలు చెల్లిస్తామని హామీ ఇవ్వడంతో స్వీపర్లు, ధర్నాను విరమించారు.

అంగన్వాడీ కేంద్రాల్లో పర్యవేక్షణ కరువు

- ఒక్క సూపర్వైజర్ రెండు సెక్టార్లు
- క్లబ్ సెంటర్లు తొలగించాలి
- యూనియన్లా అంటూ వివక్ష
- బదిలీ లేని సీడీపీఓ

నవతెలంగాణ-బల్మూరు



ఐసీడీఎస్ కార్యాలయం బల్మూర్


జినుకుంటలో బోర్డులేని అంగన్వాడీ కేంద్రం..

సమగ్ర శిశు అభివృద్ధి సేవా పథకం బల్మూరు ప్రాజెక్టు పరిధిలో మండలం లో రెండు సెక్టార్లు ఉండగా, 61 అంగన్వాడీ కేంద్రాలు ఉన్నాయి. బల్మూరు సెక్టా ర్‌లో 32 అంగన్వాడీ కేంద్రాలు ఉండగా, మహాదేవపూర్ సెక్టార్లో 22 కేంద్రాలు ఉన్నాయి. రెండు సెక్టార్లకు కలిపి ఒకరే సూపర్వైజర్ ఉండడంతో పర్యవేక్షణ నామమాత్రంగా ఉందని ఆయా గ్రామాల ప్రజలు విచారం వ్యక్తం చేస్తున్నారు. సెక్టార్‌కు ఒక సూపర్వైజర్ చొప్పున ఇద్దరు గతంలో ఉన్నప్పటికీ ప్రస్తుతం ఒకరే ఉన్నారని దీంతో పర్యవేక్షణ సక్రమం గా లేదని మండల ప్రజలు అభిప్రా యపడుతున్నారు. మహాదేవపూర్ సెక్టార్‌కు ఎవరు పర్యవేక్షణకు రాకపో వడంతో కేంద్రాల నిర్వహణ సక్రమం గా లేదని ఆరోపణలు ఉన్నాయి. ప్రధాన గ్రామాలైన గోదల్, తుమ్మన పేట, జినుకుంట, గట్టు తుమ్మన్ వంటి గ్రామాలలో పర్యవేక్షణ సక్ర మంగా లేదని ఆయా గ్రామాల ప్రజ లు విచారం వ్యక్తం చేస్తున్నారు. జిను కుంట గ్రామంలో గ్రామ పంచాయతీ వద్ద నిర్వహిస్తున్న అంగన్వాడీ కేంద్రం మరి దారుణంగా తయారైందని ఎవరు పట్టించుకోవడంలేదని పలువురు వాపో యారు. బల్మూరు మండల పరిధిలోని రెండు సెక్టార్లకు కలిపి ఇద్దరు సూపర్వైజ ర్లు ఉండగా ప్రస్తుతం ఒక సూపర్వైజర్‌ను సీడీపీఓ లింగాల మండలానికి ఇన్చార్జి గా బాధ్యతలు అప్పజెప్పడంతో ఒకరే సూపర్వైజర్ ఉండడంతో ఇలాంటి పరిస్థితు లు నెలకొన్నాయని పలువురు వాపోయారు. గతంలో ఉన్న మాదిరిగా ఇద్దరు సూపర్వైజర్‌లను తక్షణం ఏర్పాటు చేయాలని గ్రామాల ప్రజలు కోరుతున్నారు. ఒక సూపర్వైజర్ మీకు పనుల భారం ఎక్కువైంది కదా అని ఒక సూపర్వైజర్‌ను ప్రశ్నించగా సీడీపీఓ చెప్పినట్టుగా చేయాల్సిందే అంటూ తెలిపారు. సీడీపీఓ స్పందించి ఇద్దరు సూపర్వైజర్‌లను ఏర్పాటు చేయాలని మండల ప్రజలు కోరుతు న్నారు. రెండు సెక్టార్లలో ఎక్కువ శాతం అంగన్వాడీ కేంద్రాలను క్లబ్ చేసి సీడీపీఓ నడిపిస్తున్నారని ఇది ఎంతవరకు సమంజసమని మండల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. రెండు సెంటర్లను కలిపి ఒకే చోట నిర్వహిస్తుండ డంతో ఒక టీచరు విధులకు రాకుండా ఇంకొక టీచర్ వచ్చి విధులు నిర్వహిస్తున్నారని ఆరోపించారు. అంగన్వా డీ కేంద్రాలకు వచ్చే లబ్ధిదారులను గుర్తించి ఆ ప్రాంతంలోనే అంగన్వాడీ కేంద్రా న్ని నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. లబ్ధిదారులు ఒకచోట క్లబ్ సెంటర్ ఇంకొకచోట ఉండడంతో గర్భిణీలు, బాలింతలు, చిన్నపిల్లలు రావ డానికి పోవడానికి ఇబ్బందులు పడుతున్నామని విచారం వ్యక్తం చేశారు. అంగ న్వాడీ సిబ్బంది తమ సమస్యలపై ఇటీవల సమ్మెలో పాల్గొన్న వారిపై మీకు యూనియన్లా అంటూ వివక్ష చూపుతున్నారని ఇది ఎంత వరకు సమంజసమని పలువురు అంగన్వాడీ టీచర్లు విచారం వ్యక్తం చేస్తున్నారు. సమ్మెలో పాల్గొన్న వారిపై కక్ష సాధింపు చర్యగా అధికారు లు ప్రవర్తిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశా రు. సమగ్ర శిశు అభివృద్ధి కార్యాలయం ఐసీడీఎస్ ప్రారంభం నుండి వచ్చిన సీడీ పీఓ దాదాపుగా పదేళ్లు అవుతున్నా నేటికీ బదిలీ కాలేదని ఆయా గ్రామాల ప్రజలు చర్చించుకుంటున్నారు. తనకు బదిలీ లేదంటూ ఇక్కడే రిటైర్ అవుతానంటూ ధీమా వ్యక్తం చేస్తున్నారని పలువురు చర్చించుకోవడం వినిపిస్తుంది. సంబంధిత జిల్లా స్థాయి అధికారులు స్పందించి గ్రామాలలో పర్యవేక్షణ నిమిత్తం ఇద్దరు సూపర్వైజర్లను వెంటనే ఏర్పాటు చేయాలని, ఆయా గ్రామాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని మండల ప్రజలు కోరుతున్నారు.



గోదల్‌లో పిల్లలు వచ్చినా టీచర్ రానివైనం..

ఉపాధ్యాయుల కొరత తీర్చాలి

- టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కె.జంగయ్య

నవతెలంగాణ - తిమ్మాజిపేట



తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత తీర్చాలని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కె.జంగయ్య అన్నారు. ఆదివారం టీఎస్ యూటీఎఫ్ నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షులు ఆర్.కృష్ణ అధ్యక్షతన తిమ్మాజిపేట మండల కేంద్రంలో నిర్వహించిన జిల్లా కమిటీ 4వ విస్తృత సమావేశాల్లో ఆయన పాల్గొని మాట్లాడుతూ విద్యారంగం, ఉపాధ్యాయుల సంక్షేమానికై టీఎస్ యూటీ ఎఫ్ ఎల్లవేళలా కృషి చేస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో గత 8 ఏళ్ళుగా ప్రభుత్వ విద్యారంగం తీవ్ర సంక్షోభంలోకి కూరుకుపోయిందనీ, టీఎస్ యూటీఎఫ్ పక్షాన ఉమ్మడి పోరాటాల ఫలితంగా పదోన్నతులు, బదిలీల ప్రక్రియ ప్రారంభమైనప్పటికీ వివిధ కోర్టు వివాదాల కారణంగా ఆగిపోయిందని, కనుక కొత్త ప్రభుత్వం వీటన్నిటిని పరిష్కరించి పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత తీర్చి సంక్షోభాన్ని నివారించాలని ఇటీవల ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డికి ప్రాతినిధ్యం చేశామని తెలిపారు. ఫిబ్రవరి 1న కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో విద్యా వ్యవస్థకు కేటాయింపులు తగ్గించడమనేది దేశంలో ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్వీర్యం మిగిలిన సంస్థల వలెనే ప్రైవేట్ కార్పొరేట్ వ్యవస్థలకు అప్పజెప్పే కుట్ర దాగుందని ఆందోళన వ్యక్తం చేశారు. కొఠారి కమీషన్ సూచన మేరకు బడ్జెట్ లో కేంద్ర ప్రభుత్వం జీడీపీలో 15శాతం కేటాయించాలని డిమాండ్ చేశారు. అనంతరం టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్.రవిప్రసాద్ గౌడ్ మాట్లాడు తూ ప్రవేశపెట్టదలుచుకున్న నూతన జాతీయ విద్యా విధానం వలన విద్యావ్యవస్థ ను కార్పొరేట్ పరం చేసేలా ఉందని కేరళ కర్ణాటక తమిళనాడు ప్రభుత్వాల మాదిరిగానే తెలంగాణ ప్రభుత్వం కూడా స్పష్టమైన వైఖరి ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఉమ్మడి జిల్లా పూర్వ అధ్యక్షులు ఎ.పి.మల్లయ్య మాట్లాడుతూ కేంద్ర పాలకులు ప్రచారం చేస్తున్నట్లు భారతదేశం మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతున్నదన్న విషయం నిజం కాదని ఇంకా సుమారు 65 కోట్ల మంది ఆకలితో అలమటిస్తున్నారని వివిధ నివేదికలు తెలియజేస్తున్నాయని ప్రభుత్వం చెప్పే లెక్కలన్నీ కార్పొరేట్ సంస్థలవని ఆవేదన వ్యక్తం చేశారు. వారికి విద్య ఇంకా అందని ద్రాక్ష లాగానే ఉందని వాపోయారు. మన ఊరు మన బడి పథకాన్ని అన్ని పాఠశాలలకు విస్తరించి మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. సీపీఎస్ రద్దు చేసి పాత పెన్షన్ పునరుద్ధరిస్తామని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం అట్టి హామీని అమలుచేయాలని డిమాండ్ చేశారు. టీఎస్ యూటీఎఫ్ ఆధ్వర్యంలో ఎవరైనా సభ్యులు అకాల మరణం చెందితే వారి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించి ఆదుకోవడానికి కుటుంబ సంక్షేమ నిధి అనే పథకాన్ని ప్రతిష్టాత్మకంగా ప్రారంభించి అమలు పరుస్తున్నామని డిశంబర్ వరకు 15మంది మరణిస్తే వారి కుటుంబాలకు ఒకరికి 6లక్షల చొప్పున విరాళాలు సేకరించి అందజేశామని ఇటువంటి పథకాన్ని ఎవరూ అమలు చేయలేదని తెలిపారు. ఈ సమావేశాల్లో రాష్ట్ర కమిటీ సభ్యులు, జిల్లా కన్వీనర్ ఎ.చిన్నయ్య, జిల్లా అధ్యక్షులు ఆర్.కృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు యం.రమాదేవి, జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ యం.శ్రీధరశర్మ, జిల్లా కోశాధికారి జె.బాల్‌రాజ్, ఆడిట్ కమిటీ కన్వీనర్ ఎ.వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శులు, అన్ని మండలాల నుండి జిల్లా కమిటీ సభ్యులు పాల్గొని బదిలీలు పదోన్నతుల ప్రక్రియ పూర్తి చేయాలని పాఠశాలల్లో పారిశుద్ధ్య పర్సన్‌ను నియమించాలని, బోధనేతర సిబ్బందిని నియమించాలని కేజీబీవీ యూఆర్ఎస్ ఉపాధ్యాయ ఉద్యోగులకు బేసిక్-పే అమలు చేస్తూ వారిని రెగ్యులరైజ్ చేయాలని వివిధ తీర్మానాలను ప్రవేశపెట్టారు.

దళితుల వ్యతిరేక బడ్జెట్ కేంద్ర బడ్జెట్

- అంకెల్లో పెరుగుదల ఖర్చులో తరుగుదల
- కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు అంతటి కాశన్న

నవతెలంగాణ- కందనూలు



దళితుల వ్యతిరేక బడ్జెట్ కేంద్ర బడ్జెట్ అని కేవీపీఎస్ సంఘం జిల్లా అధ్యక్షు లు అంతటికాశన్న అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర కేవీపీఎస్ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌పై నిరసన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి 1న కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంటులో ప్రవేశపెట్టిన ఓటాన్ అకౌంటు బడ్జెట్ దళితులకు అంకెల్లో పెరుగుదల ఖర్చులో తరుగుదలగా ఉందని దళితుల సమగ్ర అభివృద్ధి పట్ల స్పష్టత లేదని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. 102శాఖల ద్వారా ఖర్చు పెడుతున్న ప్రభుత్వం అందరితో కలిపి ఖర్చు చేస్తూ మోసం చేస్తుందన్నారు. దళితుల ప్రత్యక్ష ప్రయోజనాల కోసం సబ్ ప్లాన్ నిధులు ఖర్చు చేయాలని డిమాండ్ చేశారు. దళితులకు సాధారణ బడ్జెట్ అంబరిల్లా బడ్జెట్ సబ్‌ప్లాన్ బడ్జెట్ 3 రకాలుగా కేటాయిస్తున్నట్లు ప్రభుత్వం గొప్పలు చెబుతోందన్నారు. కానీ సగం మాత్రమే ఖర్చు చేసిందన్నారు. ప్రత్యేకంగా ఒక నోడల్ అధికారిని నియమించి దళితుల విద్య, వైద్యం, ఇండ్లు, ఉపాధి, విదేశీ చదువులు, మౌలిక వనరుల కల్పన కోసం ఖర్చు చేయలన్నారు. సామాజిక న్యాయాన్ని సమాధి చేసే విధంగా రిజర్వేషన్లు రద్దు చేసే దిశగా ప్రభుత్వం ఆలోచిస్తుందన్నారు. దళితుల ఉద్యోగ కల్పనపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదన్నారు. 80కోట్ల మందికి ఉచిత ఆహారం అంటున్న ప్రభుత్వం పదేళ్లలో భారతదేశం దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న దేశాల్లో 107 స్థానంలో, ప్రపంచ ఆకలి సూచికలో 131స్థానంలో ఎందుకు ఉందో సెలవు ఇవ్వాలన్నారు. ఈ మొత్తం బడ్జెట్ తీరు చూస్తే బడా పారిశ్రామిక వేత్తలకు ఊడిగం చేస్తూ పేదలకు ద్రోహం చేసేదిగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు అనుముగల సత్యనారాయణ, నాగపూర్ మధు, శివరాం, నరసింహ, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.



ఆత్మ రక్షణకు కరాటే : ఎస్పీ

కందనూలు : ఆత్మ రక్షణకు కరాటే ఎంతో ఉపయోగపడుతుందని ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని మున్నూరు కాపు ఫంక్షన్ హాల్‌లో ఆదివారం సెకండ్ నాగర్‌కర్నూల్ డిస్టిక్ టేక్ వర్డ్ ఛాంపియన్‌షిప్ 2024 ఛాంపియన్‌షిప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరాటే ఆత్మ రక్షణ నైపుణ్యాలను నేర్పుతుందని, ఆలోచన విధానాన్ని, ఏకాగ్రత, క్రమ శిక్షణ, శారీరక ఆరోగ్యం, ఆత్మవిశ్వాసం పెరుగుతుందన్నారు. ముఖ్యంగా కరాటే శిక్షణ మహిళలకు నేడు సమాజంలో జరుగుతున్న అకృత్యాలు, అత్యాచారాలు, యాసిడ్‌దాడులను తమకు తాను రక్షించు కొనుటకు ఉపయోగపడుతుందన్నా రు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు తెప్ప శ్రీనివాసులు, సెక్రటరీ రవికుమార్, ట్రెజరర్ కే.స్వాతి, మాస్టర్లు రామకృష్ణ, వెంకటస్వామి, భాను ప్రకాష్, శ్రీను, పరమేష్, అశోక్, శ్రీనివాసులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

16న దేశవ్యాప్తంగా పారిశ్రామిక సమ్మె

నవతెలంగాణ- కందనూలు

కేంద్ర బీజేపీ ప్రభుత్వ కార్మిక, రైతాంగ, ప్రజా వ్యతరేక విధానాలను నిరసి స్తూ ఫిబ్రవరి16న దేశవ్యాప్తంగా నిర్వహించే పారిశ్రామిక సమ్మె, గ్రామీణ బంద్ ను విజయవంతం చేయాలనీ కేంద్ర కార్మిక సంఘాల పిలుపునిచ్చాయి. ఆదివా రం లక్ష్మణాచారి భవన్, ఏఐటీయూసీ జిల్లా కార్యాలయంలో జిల్లా కార్మిక, ఉద్యో గ, సంఘాల రైతు వ్యవసాయ కార్మిక ఐక్య కార్యాచరణ కమిటీ జిల్లా సదస్సును నిర్వహించింది. ఈ సదస్సులో ఏఐటీయూసీ తెలంగాణ రాష్ట్ర ఉప ప్రధాన కార్య దర్శి ఏం.నరసింహ, మారేడు శివశంకర్ (ఏఐటీయూసీ), ఆర్.శ్రీనివాసులు (సీఐటీయూ), జిల్లా సహాయ చిన్నపాగ శ్రీనివాసులు, (ఏఐటీయూసీ), గ్రామపం చాయతీ యూనియన్, జిల్లా అధ్యక్షులు పెరుమల్ల శంకరయ్య, ఏం.శ్రీనివాసులు (రైతు సంఘం), చింత ఆంజనేయులు, వ్యవసాయ కార్మిక సంఘం ఆంజనేయు లు (ఏఐటీయూసీ)లు అధ్యక్షవర్గంగా, మారేడు శివశంకర్ (ఏఐటీయూసీ), ఆంజ నేయులు సీఐటీయూ వ్యవహరించారు, ఈ సందర్భంగా హెచ్.ఆనంద్‌జీ మాట్లా డుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పరిపాలనా అధికారాలను పూర్తిగా దుర్వి నియోగం చేస్తూ, రాజ్యాంగ సంస్థలను నిర్వీర్యం చేస్తూ ప్రజల హక్కులను కాలరా స్తోందని, ప్రశ్నించే గొంతుకలను అణిచివేస్తుందని మండిపడ్డారు. కార్మికుల సంక్షేమం కోసం పోరాడి తెచ్చుకున్న 44 కార్మిక చట్టాలను మోడీ ప్రభుత్వం నిరంకుశంగా రద్దు చేసి, కార్మిక చట్టాలను 4 కోడ్ లుగా విభజించి కార్మికులను కార్పొరేట్ సంస్థలకు బానిసలుగా మార్చివేసింది ఆగ్రహం వ్యక్తం చేసారు. ఈ నల్ల కోడ్లతో దేశంలోని కార్మికులంతా హక్కులు, సామాజిక భద్రతను కోల్పోయి రోడ్డున పడే పరిస్థితి ఏర్పడిందని అయన ఆవేదన వ్యక్తం చేసారు. కేంద్ర ప్రభుత్వ కళ్ళు తెరిపించేందుకు కార్మికులు, రైతులు కలసి ఈనెల 16న దేశవ్యాప్తంగా పారిశ్రామిక సమ్మె గ్రామీణ బంద్ నిర్వహిస్తున్నామని, సామాన్య ప్రజలు, విద్యార్థి, నిరుద్యోగులు, మహిళలు, కార్మికులు, రైతులు పెద్దఎత్తున పాల్గొని రాష్ట్ర వ్యాప్తంగా పారిశ్రామిక/గ్రామీణ బంద్ జయప్రదం చేయాలని కోరారు. ఈ సదస్సులో ఏఐటీయూసీ హమాలీ కార్మికులు బాలస్వామి, యాదగిరి, శివ, సెంట్రింగ్ యూనియన్ జిల్లా అధ్యక్షులు బాలపీరు, గ్రామపంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన



వంగూరు : మండలంలోని చౌదర్పల్లి గ్రామంలో ప్రభుత్వ పాఠశాల ప్రహ రీ గోడ శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ పాల్గొన్నారు. ఆదివారం ప్రహరి గోడ శంకస్థాపనతో పాటు గ్రామ యువకులకు క్రికెట్, వాలీబాల్ పంపిణీ చేశారు. అనంతరం గ్రామంలో తిరిగి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సీసీ రోడ్లు, నూతన భవనం అవసరమని గ్రామస్తులు తెలపగా త్వరలోనే వాటికి కూడా భూమిపూజ చేస్తానని తెలిపారు. అదేవిధంగా ఎన్నికలలో ఇచ్చిన హామీలలో భాగంగా ఈ 15రోజులలో రెండు గ్యారెంటీలు కూడా ప్రవేశ పెడతామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో మండల అధ్యక్షు లు పండిత్రావం, సర్పంచ్ చిన్న కిష్టమ్మ, బుద్ధ మధుకర్ రెడ్డి, తిరుమలయ్య, వెంకటయ్య, వెంకటరామిరెడ్డి, యాదవ రెడ్డి, కురుమయ్య పాల్గొన్నారు.

ఎస్ఐ సతీష్‌కు సన్మానం

పెద్దకొత్తపల్లి : మండల నూతన ఎస్ఐగా పదవి బాధ్యతలు స్వీకరించిన ఎస్ఐ సతీష్‌ను ఆదివారం కాంగ్రెస్ మండల అధ్యక్షులు తగిలి కృష్ణయ్య, కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి, సన్మానించారు. కార్యక్రమంలో కిసాన్ సెల్ మండల అధ్యక్షులు పిట్టల శ్రీను, కల్వకోలు గ్రామ అధ్యక్షులు వెంకటస్వామి, గంట్రావు పల్లి గ్రామ అధ్యక్షులు లక్ష్మణ మూర్తి, చిన్న కొత్తపల్లి గ్రామ అధ్యక్షులు సైదులు, ముష్టిపల్లి బీఎల్‌పి రాజేందర్, నారాయణపల్లి మల్లేష్, సత్యనారాయణ పాల్గొన్నారు.

కన్న కతూరునే కడతేర్చిన కసాయి తండ్రి

నవతెలంగాణ- బిజినేపల్లి



కంటిపాప కాపాడిల్సిన కన్నతండ్రే కసాయిగా మారి అభం శుభం తెలియని పాలుగారే కన్నకూతురిని కడతేర్చాడు. పోలీసులు ఆదివారం తెలిపిన వివరాల మేరకు మండలంలోని రాంరెడ్డిపల్లి తాండకు చెందిన కేతావత్ తిరుపతి నాయక్ కు శివలీలతో రెండేండ్ల క్రితం వివాహం జరిగింది. బతుకు తెరువు కోసం హైద రాబాద్‌లోని మియాపూర్‌లో ఉంటూ ఆటో నడుపుకుంటూ భార్య, కూతురు శశికళ(14నెలలు)తో కలిసి జీవనం సాగిస్తున్నాడు. కొంతకాలంగా భార్యపై అను మానం పెంచుకున్న నిందితుడు తిరుపతి నాయక్ ఆమెతో నిత్యం గొడవ పెట్టు కునేవాడు. అది భరించలేక భార్య శివలీల మియాపూర్‌లోనే కూలీ పనులు చేసుకొని బతుకుతున్న తల్లిదండ్రుల వద్దకు పాపతో సహా వెళ్ళి పోయింది. భార్య కాపురానికి రాకపోవడంతో శనివారం సాయంత్రం భార్య దగ్గరకు వెళ్ళి గొడవపడి కూతురు చిన్నారిని వెంటబెట్టుకొని తన స్వంత గ్రామమైన రాంరెడ్డిపల్లికి తీసుకో చ్చాడు. ఫుల్‌గా మద్యం సేవించి మద్యం మత్తులో తల్లిపై కక్షతో శనివారం అర్ధరాత్రి తర్వాత చిన్నా రి నోరు మూసి, గొంతు పిసికి ఊపిరి ఆడకుండా చేసి చంపేశా డు. ఆదివారం ఉదయం మద్యం మత్తు దిగిన తర్వాత ఆటోలో పసిపాప మృతదేహంతో సహా పోలీసు స్టేషన్‌కు వచ్చి నిందితు డు లొంగిపోయాడు. ఈ ఘటన పై భార్య శివలీల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ గోపాల్ నాయక్ తెలిపారు.

నవతెలంగాణ 4
సమగ్ర తెలుగు దినపత్రిక
నారాయణపేట-గద్వాల
సోమవారం | ఫిబ్రవరి 5, 2024 | www.navatelangana.com

కొత్తపల్లి ప్రీమియర్ లీగ్



ఊట్కూర్ : క్రీడల్లో జాతీయ, అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని బీజేపీ నాయకులు ఆర్ నరసింహ క్రీడాకారులకు సూచించారు. ఆదివారం మండ లంలోని కొత్తపల్లి గ్రామంలో గ్రామ బీజేపీ శాఖ ఆధ్వర్యంలో ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్న మెంట్ నిర్వహించారు. ఈ టోర్నమెంట్‌కు ఆర్ నరసింహ ప్రారంభించి క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఈ కార్యక్ర మానికి ఎం. రాజు ఆర్. నర్సిములు. వై. బలరాం టీ. రామాం జనేయులు రికెళ్లి నరసింహ, కుమ్మరి నాగప్ప , ఆర్. వెంక టేష్ , వీ. నర్సి ములు , గ్రామ స్తులు , క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

సీఓఈ ఎంట్రన్స్ పరీక్ష



గట్టు : మండల కేంద్రం లోని సంక్షేమ గురుకుల పాఠశా లలో 2024 - 25 కు సంబంధించిన సీఓఈ ఎంట్రెన్స్ పరీక్షలు నిర్వహి ంచారు. ఈ పరీక్ష కేంద్రానికి 600 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉం డగా అందులో 580 మంది విద్యార్థులు మాత్రమే హాజరయ్యారు. సజావుగా పరీక్ష జరిగినట్లు గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ వాణి , డిపార్ట్మెంట్ ఆఫీసర్ సువర్ణ తెలిపారు.



బడి,బయటి బాలికలకు పోటీలు

నారాయణపేటటౌన్ : బేటీ బచావో బేటీ పడావో పథకం అమలులో భాగంగా మహిళాభివృద్ధి , శిశు సంక్షేమ శాఖ, జిల్లా యువజన క్రీడా శాఖ సహకారంతో మక్తల్ ప్రాజెక్టు పరిధిలో బడి బయటి అమ్మాయిలకు క్రీడా పోటీలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి సీఐ చంద్రశేఖర్ హాజరై బాలికలు ఈ సమాజంలో ఉన్నతంగా జీవించాలని బాల్య వివాహాలను అరికట్టాలని, అవకాశాలు కల్పించుకొని తమ లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు. ఫోక్సో చట్టం, బాల్య వివాహాల నిర్మూలన చట్టంపై వివరించారు. జిల్లా యువజన, క్రీడా శాఖ అధికారి వెంకటేష్ మాట్లాడుతూ కలెక్టర్, జిల్లా సంక్షేమ అధికారి ప్రత్యేక ప్రోత్సాహంతో బడి మానిన అమ్మాయిలకు ఓపెన్ స్కూల్లో అడ్మిషన్ కల్పించడమే కాకుండా వినూత్న ఆలోచనతో వారికి ఆటపోటీలు నిర్వహించాలని సూచించారు.బాలికలు తమ లక్ష్యాలను ఏర్పరచుకొని జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించడానికి అవకాశాలు కల్పించలనే ఉద్దేశంతో ఈ ఆటపాటలు నిర్వహించడం జరుగుతుందని అ న్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై లక్ష్మారెడ్డి, ప్రధానోపాధ్యాయులు అనిల్ గౌడ్, సీడీపీఓ సరోజిని, వార్డు కౌన్సిలర్ ప్రసన్న, టీయూపీఎస్ ప్రెసిడెంట్ రవీందర్, పీఆర్‌టీయూ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, ఎస్ యూటీఏ అధ్యక్షులు వెంకటేశ్వర్లు, వివిధ పాఠశాల వ్యాయమ ఉపాధ్యాయులు విష్ణు వర్ధన్ రెడ్డి, రాజేశ్వరి, పరంజ్యోతి, రూప, అమ్రేష్, రాఘవేందర్,స్వప్న, జిల్లా మహిళా సాధికారత కేంద్రం ప్రతినిధులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ప్రంశాంతంగా ఇంటర్ ప్రాక్టికల్స్

- మనపాడు ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ పద్మవతమ్మ

ఉండవల్లి : ఇంటర్మీడియట్ బైపీసీ, ఎంపీసీ విద్యార్థినీ, విద్యార్థులకు ప్రాక్టికల్ పరీక్షలు ఆదివారంలో ముగిసినట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ పద్మ తెలిపారు. నాలుగు రోజులు పాటు జరిగిన ఈ ప్రాక్టికల్ పరీక్షల్లో విద్యార్థు లకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రశాం తంగా పరీక్షలు నిర్వహించిన చేపట్టినట్లు తెలిపారు. మానపాడి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం నుంచి కూడా ఎంపీహెచ్ డబ్ల్యుఓ ఒకేషనల్ ప్రాక్టికల్స్ పరీక్షలు కూడా రాశారని తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఈ పరీక్షల నిర్వహణ బాధ్యతలు ఎగ్జామినర్లు నిర్వహించినట్లు పేర్కొన్నారు. బైపీసీలో 21 మంది ఎంపీసీలో 15 మంది విద్యార్థులు హాజరైనట్లు తెలిపారు

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి : ఎస్ఐ



గట్టు : వాహనదారులు విధిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ఎస్సై నందికర్ సూచించారు. జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాల సంద ర్భంగా జిల్లా ఎస్పీ రితిరాజ్ ఆదేశాల మేరకు.. గట్టు ఎస్సై మాచర్ల గ్రామ ంలోని శనివారం రాత్రి ట్రాఫిక్ పై హెల్మెట్ పై వాహనదారులకు అవగా హన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు విధిగా హెల్మెట్ ధరించాలని అన్నారు. ఆయనతో పాటు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కళాకారులకు సన్మానం

ధరూరు : ఉర్సు సందర్భంగా.. జోగులాంబ గద్వాల జిల్లాలోని ధరూరు మండల పరిధిలో నీలహల్లి గ్రామంలో ఆదివారం కళా బృందం విద్యార్థి విద్యార్థునులచే ఆట పాటలతో ఘనంగా నిర్వహించారు. కళా బృందం రంగస్వామి అంబికా వెన్నల శిక్షణ ఇచ్చిన వారికి ప్రత్యేక ధన్య వాదాలు తెలిపారు. 25 రోజులు శిక్షణ ఇచ్చి చక్కగా విద్యార్థి, విద్యార్థినులు అద్భుతంగా డాన్సులు చేశారు అని డ్యాం వెంకటన్న సంతో షంగా ఉందని తెలిపారు. గ్రామస్తులు జగన్ తదితరులు తెలిపారు. జంగీల్ సాబ్ ఉర్సు సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మెహన్‌రెడ్డి తనయుడు బండ్ల సాయి సాకేత్ రెడ్డి హాజరై డ్యాం వెంక టన్నకి గ్రామ పెద్దలు ఎంపీటీసీ, నాయకులు శాలువాతో సన్మానించారు. జంగిల్ సాబ్ ఉర్సు సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమనికి సభా అద్యక్షన ఇచ్చిన గ్రామ పెద్దలకు నమస్కారం అని ఉప్పేర్ కృష్ణ మాట్లాడుతూ నీలహాల్లి గ్రామ ప్రజలందరికీ జంగీల్ సాబ్ ఉర్సు శుభాకాంక్షలు తెలిపారు. ఇలాగే గ్రామంలో ప్రతి ఒక్కరూ కలసి కట్టుగా అన్ని కార్యక్రమాలు చేయాలని, గ్రామం అభివృద్ధి చెందాలంటే గ్రా మంలో ప్రతి ఒక్కరూ ఐక్యతగా ఉంటే అప్పుడే గ్రామం అభివృద్ధి చెందు తుందన్నారు.డ్యాం వెంకటన్న మాట్లాడుతూ సాంస్కృతిక కార్యక్ర మంలో చాలా చక్కగా అలంకరించిన వేణు సౌండ్ సిస్టం స్టేజ్ మేనేజ్‌మెంట్‌కు కృతజ్ఞతలు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సరోజ ఈరన్న, ఆలయం కమిటీ చైర్మన్ వెంకటరామిరెడ్డి, కౌన్సిలర్స్ నాగిరెడ్డి నరహరి శ్రీనివాసులు, ఉప సర్పంచ్ రంగస్వామి, గద్వాల టౌన్ పార్టీ అధ్యక్షులు గోవిందు ఉపాధ్యక్షులు ధర్మ నాయుడు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు హనుమంతు, విజయ్ గౌడ్, విక్రమ్ గౌడ్, కుర్వ దుబ్బన్న, కృష్ణ , వెంకటేష్, వీరేష్,జగన్, రాజు , చిన్న, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




నత్తనడకన బైరాపురం బ్రిడ్జీ పనులు

- ఇష్టారాజ్యంగా పనులు..
- అధికారుల పర్యవేక్షణ కరువు
- పర్సంటేజిలు ఇస్తే చాలు.. ఇక అంతేసంగతులు

ఉండవల్లి : రెండు రాష్ట్రాల సరిహద్దు మధ్య బ్రిడ్జీ లేకపోవడంతో భారీ వర్షాలకు నీటి నిల్వతో గ్రామం ముంపునకు గురవుతోంది. ఈ సమస్యను గ్రామ ప్రజలు నాయకులకు చెప్పడంతో పనులు చేయడానికి నిధులు మంజూరు చేసి సంవత్సర కాలం గడుస్తోంది. ఇట్టి పను లను వచ్చే వర్షాకాలం నాటికి కష్టాలు గట్టెక్కెందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని అల్లంపూర్ నియో జకవర్గ ప్రజలు కోరుతున్నారు. ఈ రోడ్డు నియోజవర్గానికి ప్రధానమైన రోడ్డుగా మారింది. ఆంధ్రప్రదేశ్ సమీపంలో ని కర్నూలు పట్టణం సమీపంలో ఈ గ్రామం వెలిసింది. ఉండవల్లి మండలంలోని బైరాపురం బసాపురం గ్రామా ల్లోని దుస్థితి. వర్షాలు ఎక్కువగా కురిస్తే గ్రామం నీటిమ యంగా మారుతోంది. పరిష్కారం కోసం రోడ్డుకి ఇరువైపుల వంతెన ఏర్పాటు చేసి. మూడు కిలోమీటర్ల దూరం వరకు బీటీ రోడ్డు మంజూరు కోసం అనుమతులు లభించాయి. ఈ నిధులు దాదాపు రూ. 23 కోట్లు మంజూరైనట్లు అధికా రు లు వెల్లడించారు. పనుల్లో పురోగతి లేకపోవడంతో గ్రామ ప్రజలు ఇబ్బందుల మధ్య రాకపోకలు కొనసాగిస్తున్నారు.

అడుగడుగునా గుంతలు..





బైరాపురం - బస్సాపూర్ రోడ్డు మొత్తం పూర్తిగా దెబ్బ తింది. దీంతో ప్రయాణించడం కష్టంగా మారింది. బస్సుల రాకపోకలకు పెద్ద సమస్యగా ఏర్పడింది. పనులు పూర్త యితే తప్ప ఇబ్బందులు తొలగవని స్థానికుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాత్రి వేళల్లో రాకపోకల సమయంలో ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకొస్తుందోనని స్థానికులు వాపో తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి బ్రిడ్జీ నిర్మాణ పనులను పూర్తి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని స్థానికులు కోరుతున్నారు.

అధికారుల పర్యవేక్షణ కరువు..

అసెంబ్లీ ఎన్నికలు రావడంతో శంకుస్థాపన చేసే పనులు నిలిచిపోయాయి. ఈ మధ్యకాలంలో పనులు కొనసాగుతున్న అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో కాంట్రాక్టర్ పనులు ఇష్టానుసారంగా పనులు చేస్తున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. ఉన్నతాధికారులు స్పం దించి పనులను పర్యవేక్షించి పూర్తి చేసేవిధంగా చూడాలని అలంపూర్ నియోజకవర్గ ప్రజలు కోరుతున్నారు.

పనుల్లో నాణ్యత ప్రమాణాలు కరువు..

పనుల్లో నాణ్యత ప్రమాణాలు కరువయ్యాయి. కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కారణంగా పనుల్లో నాణ్యత లోపిం చింది. అధికారులు పర్యవేక్షణ లేకపోవడంతో ఎప్పుడు పడితే అప్పుడు పనులు చేపడ్తున్నారు. వర్షాకాలానికి ముందే పనులు పూర్తయ్యేవిధంగా చూడాలి.

- పాండు , స్థానికుడు.

హక్కుల కోసం పోరాడటమే బీఆర్ఎస్ పంతం

- వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి

ధరూరు : హక్కుల కోసం పోరాటమే బీఆర్ఎస్ పంతం అని వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు డీ. ఆర్ విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వైస్ ఎంపీపీ పాల్గొని మాట్లాడారు. కృష్ణనది యాజమాన్య బోర్డ్‌కు రాష్ట్రం లోని ప్రాజెక్టులను అప్పగించడాన్ని వ్యతిరే కిస్తూ కాంగ్రెస్ నాయకులపై తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. నీళ్లు.. నిధులు.. నియామకాల కోస మే స్వరాష్ట్ర ఉద్యమం చేసింది. అటువంటి విధా నానికి స్వస్తి పలికి మళ్లీ కృష్ణా నదిపై కేంద్ర పెత్త నంను పెంచి తర్వాత మన నీటి వాటాలను తగ్గిం చడానికి బోర్డు ఒప్పందం.. మరొకసారి రైతులను 60 సంవత్సరాలు అంధకారంలోకి నెట్టడానికేనా మీ ఒప్పందాలు అని, వీటిని రైతులు గమనిస్తూనే ఉన్నారన్నారు.నోరు ఉంది కదా అని మీ ఇష్టం వచ్చి నట్టు మాట్లాడితే ఇక్కడ ఎవ్వరూ చూస్తూ.. ఊరు కోరని, మీ విధానాలతో 60 సంవత్సరాలు గోస పడ్డాం.తాగునీటికి, సాగునీటికి నోచుకో లేదని ఆవే దన వ్యక్తంచేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేసిన ఘనత కేసీఆర్‌కి దక్కిందని,



గద్వాల ప్రాంతంలో 1 లక్ష 36 వేల ఎకరాలకు నెట్టేంపాడు ద్వారా నీళ్లు అందించిన ఘనత తమ నాయకుడు బండ్ల కృష్ణమోహన్‌రెడ్డిదే అలాంటి నాయకుని అవగాహన లేదంటారా.. మీరేదో మాట్లాడాలను కొని అవగాహన రాహిత్యం లేకుండా మాట్లాడితే మరొకసారి రైతు ఉద్యమం తప్పదని అన్నారు. ఏది ఏమైనా స్వరాష్ట్ర ప్రయోజనాలను సాగు రైతుల బతుకులను దృష్టిలో ఉంచుకొని కే ఆర్ ఎం బీ బోర్డుకు మీరు ఇస్తున్నటువంటి సంపూర్ణ హక్కులను వెనక్కి తీసుకోకపోతే మరో పోరాటానికి సిద్ధమవుతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు డీ.ఆర్ విజయ్‌కుమార్ , సర్పంచుల సంఘం మాజీ మండల అధ్యక్షుడు రఘువర్ధన్ రెడ్డి , ధరూర్ మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు సర్వారెడ్డి, డీ. వై రామన్న బీఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షుడు చిట్టెం పురుషోత్తంరెడ్డి, యూత్ ప్రధాన కార్యదర్శి సంజీవ్ స్మాట్, రాముడు , నాయకులు శ్రీనివాసులు , సత్తన్న , రాముడు, లాజర్ , నర్సింహులు , దేవన్న తదితరులు పాల్గొన్నారు.

షీ టీమ్‌తో భరోసా : ఎస్పీ



నారాయణపేటటౌన్ : మహిళలు, బాలికలు వేధింపులకు గురైతే వెంటనే షీ టీమ్ వాట్సప్ నెంబర్ 8712670398 కు సమాచారం ఇవ్వాలని ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. నారాయణపేట జిల్లాలో మహి ళలు, విద్యార్థినిలు ఎవరైనా వేధింపులకు గురైన ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, చేసిన వెంటనే జిల్లా షి టీమ్ పోలీసులను సంప్రదించాలని ఎస్పీ సూచించారు. జిల్లాలో ఉన్న షీ టీమ్స్ బృందాలు ప్రభుత్వ కళాశాలలో, పాఠశాలల్లో, తెలంగాణ మోడల్ స్కూళ్లలో, రెసిడెన్షియల్ స్కూల్ లలో కేజీబీవీ స్కూళ్లలో విద్యార్థిని విద్యార్థులకు ర్యాగింగ్, ఈవ్‌టీజింగ్, ఫోక్సో, షీ టీమ్స్, యాంటీ హ్యుమెన్ ట్రాఫికింగ్ తదితర వాటిపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, ప్రతి కళాశాలలో స్టూడెంట్స్, లెక్చరర్స్‌తో కలిసి యాంటీ ర్యాగింగ్ టీమ్ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భగా ఎస్పీ మాట్లాడుతూ షీ టీమ్స్ ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలు అందిస్తాయని తెలిపారు. షీ టీమ్ కంప్లైంట్ క్యూఆర్ కోడ్ గురించి తెలియజేస్తూ ఆన్లైన్ ద్వారా ఎక్కడి నుంచి అయిన ఫిర్యాదు చేసేందుకు ఉపయోగపడే ఈ షీటీమ్ కంప్లైంట్ క్యూఆర్ కోడ్ స్కానింగ్ పోస్టర్స్ ను జిల్లాలో బస్ లల, బస్ స్టాండ్ లలో, సినిమా హల్ లో, స్కూల్స్, కళాశాలలు, ఇతర ముఖ్యమైన, రద్దీ ప్రాంతాలలో అతికించబడి ఉంటాయని జిల్లాలో ఎవ్వరైనా బాధిత మహిళలు షీటీమ్ కు ఫిర్యాదు చేయదలుచుకున్నప్పుడు ముందు గానే తమ మొబైల్ నందు క్యూఆర్ కోడ్ స్కానర్ ను కలిగి ఉండాలని తమ ఫోన్‌తో పోస్టర్ పై ఉన్న క్యూఆర్ కోడ్ ను స్కాన్ చేయడం ద్వారా లింక్ వస్తుందని, దీనిని క్లిక్ చేయగానే ఫిర్యాదు ఫోరం ఓపెన్ అవుతుందని, అందులోని పేరు, లొకేషన్ తదితర వివరాలను పూరించి సబ్మిట్ చేయగానే జిల్లా పోలీస్ కార్యాలయంలో షీ టీమ్ సాఫ్టువేర్ విభాగానికి చేరుతుందని తెలిపారు. అక్కడ నిరంతరం పర్యవేక్షించే సిబ్బంది ఎప్పటి కప్పుడు ఆన్లైన్ లో వచ్చే ఫిర్యాదులను స్వీకరించి ఆ లొకేషన్ కు దగ్గరలో ఉన్న పోలీస్ అధికా రులకు ఫార్వర్డ్ చేయడం ద్వారా సంబంధిత అధికారులు లొకేషన్‌కు చేరుకొని తదుపరి చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. ఎలాంటి వేధింపులకైనా గురయ్యే మహిళలు షీ టీంకు ఫిర్యాదు చేయదలచుకునే మహిళలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. మహిళల వివరాలు గోప్యంగా ఉంచబడతాయని, అంతే కాకుండా మహిళలను ఎవరైనా వేధించిన రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేళనగా మాట్లాడిన ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే 100 లేదా షీ టీమ్ వాట్సప్ నెంబర్ 8712670398 లకు ఫోన్ చేసి ఫిర్యాదు చేసినచో వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

పాలకులం కాదు.. సేవకులం : సర్పంచ్



ఊట్కూర్ : పాలకులం కాదు.. నేను ప్రజల సేవకులం అని, పదవికి మాత్రమే విరమణ.. ప్రజా సేవకు కాదని ఊట్కూర్ సర్పంచ్ సూర్య ప్రకాష్ రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ని గ్రామ పంచాయతీ భవనం దగ్గర సర్పంచ్ పాలక మండలి పదవీ కాలం ముగియడంతో సర్పంచ్ సభ్యులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సూర్యప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ సర్పంచ్‌ల పదవీ కాలం ముగియడంతో సర్పంచ్ బాధ్యత నుంచి తప్పుకుంటున్నానని, కానీ ప్రజాసేవయే కర్తవ్యం అన్నారు. తనపై ఉన్న నమ్మకంతో గ్రామ ప్రథమ పౌరుడిగా ఎన్నుకున్న ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీలకు అతీతంగా సహక రించిన గ్రామ నాయకులలు, కార్యకర్తలకు ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. గ్రామానికి తన కర్తవ్యంగా భావించి అన్నిరంగాల్లో అభివృద్ధి చేయడం జరిగిం దని పేర్కొన్నారు. ఎప్పుడూ ప్రజా సేవ చేయటంలో ఆనందంఉందన్నారు. పదవీ ఉన్నా.. లేకున్నా ఎప్పుడు ప్రజల మధ్య ఉండి ప్రజా సేవ చేయడమే తన భాగ్యంగా భావించడం జరుగు తుందన్నారు. అనంతరం వివిధ పార్టీల నాయకులు గ్రామ పెద్దలు మాట్లాడుతూ సర్పంచ్ గా సూర్య ప్రకాష్ రెడ్డి చేసిన సేవలను అభివృద్ధి పను లను గుర్తు చేశారు. 2021.20 22 సంవత్సరంలో ఊట్కూర్ ఉత్తమ గ్రామపంచాయతీగా అవార్డు అందుకోవటం జరిగిం దని పేర్కొన్నారు. కరోనా సమయంలో కూడా ఇబ్బం దులు ఉన్న గ్రామ అభివృద్ధి పనుల్లో దూసు కుపోయామన్నారు. కొన్ని నెలలు చెక్‌పవర్ లేకున్నా అభివృద్ధిలో రాజీ పడకుండా అభివృద్ధి పనులు చేసి నట్లు తెలిపారు. జిల్లా, మండల స్థాయి అధికారుల సహాయ సహకారాలు పుష్కలంగా ఉన్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పంచా యతీ కార్యదర్శి సుమారెడ్డి , ఎంపీటీసీలు , వివిధ పార్టీల నాయకులు, గ్రామ పెద్దలు, యువ కులు అంగన్వాడీ టీచర్స్ , ఆశా వర్కర్స్, చౌకధర డీలర్స్, గ్రామపంచాయతీకార్మికులు గ్రామస్తులుపాల్గొన్నారు.

ఎస్సీ కమ్యూనిటీ భవనంకు ప్రొసీడింగ్

- అభివృద్ధికి సహకరించాలి

- జెడ్పీటీసీ శంషాద్ ఇస్మాయిల్

అలంపూర్ : మండలంలోని బుక్కాపురం గ్రామంలో ఎస్సీ కమ్యూనిటీ భవనం నిర్మించేందుకుగాను ఆదివారం జెడ్పీటీసీ శంషాద్ ఇస్మాయిల్ గ్రామస్తులకు ప్రొసీడింగ్ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ మాట్లాడుతూ జెడ్పీటీసీ నిధుల నుంచి ఎస్సీ కమ్యూనిటీ భవన నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టనున్న అభివృద్ధికి పనులకు ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బుక్కాపురం గ్రామస్తులు భాస్కర్, మద్దిలేటి, ఆంజనేయులు, మధు, రఫీ, కోనేరు ఉపసర్పంచ్ నరసింహ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

చర్చి నిర్మాణానికి ఆర్థిక సహాయం..

బుక్కాపురం గ్రామంలో నిర్మిస్తున్న చర్చికి నిర్మాణానికి జెడ్పీటీసీ ఆర్థిక సహాయంగా రూ.20వేల రూపాయలను గ్రామస్తుల సమక్షంలో పాస్టర్ నహిమియాకు అందజేశారు. చర్చి నిర్మాణానికి సహకరించినందుకు పాస్టర్ జెడ్పీటీసీకి కృతజ్ఞతలు తెలిపారు.



జన్మదిన వేడుకల్లో.. గొంగళ్ల రంజిత్ కుమార్

ధరూర్ : మండలంలోని మార్లబీడు గ్రామానికి చెందిన వాసు మనువడి రాఘవేంద్ర పుట్టినరోజు వేడుకల్లో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్ పాల్గొని కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు, మల్దకల్ మండల అధ్య క్షుడు విష్ణు, ప్రేమ్ రాజ్, దొడ్డన్న, ధరూర్ గ్రామ అధ్యక్షుడు ఆంజనేయులు, రాము, ఆంజనేయులు, కృష్ణ, తో పాటు గ్రామ నాయకులు జమ్మన్న, గోవిందు, ధర్మన్న, ఆంజనేయులు, నరసింహాలు, కర్రెప్ప, జమ్మన్న, పెద్ద ఆంజనేయులు, పరశు రాములు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



'కాలనీ అభివృద్ధి కోసం కృషి'

నవతెలంగాణ-గండిపేట్



కాలనీలో ప్రజా సమస్యలు పరిష్కరించడం కోసమే కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్టు మాజీ వార్డు సభ్యులు పాపయ్య యాదవ్ అన్నారు. ఆదివారం బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్ ఏడవ వార్డు డివిజన్లో అమృత అవేనులో నూతన కమిటీని ఏర్పాటు చేశారు. అధ్యక్షులుగా రవికుమార్ వైస్ ప్రెసిడెంట్‌గా ప్రదీప్ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, ట్రెజరస్ భాస్కర్ రెడ్డి ఎగ్జిక్యూట్ మెంబర్స్ కే పాపయ్య యాదవ్, విజయ్ విమల్, జగదీష్, శ్రీదేవి ,తేజ వికాస్, ఆదిత్య చౌదరి, లలిత, రాజు గౌడ్, విజయ్ కుమార్, శంకర్, ఆంజనేయులు ఎన్నుకున్నారు.

గ్రామపంచాయతీ పాలకవర్గానికి సన్మానం

నవతెలంగాణ-కేశంపేట



మండల పరిధిలోని చింతకుంటపల్లి గ్రామ సర్పంచ్ పోచమోని పార్వతమ్మ జంగయ్యతోపాటు పంచాయతీ పాలకవర్గాన్ని ఠాగూర్ యూత్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా సన్మానించారు. ఐదేండ్లలో గ్రామ అభివృద్ధి కోసం గ్రామపంచాయతీ పాలకవర్గం చేసిన కృషిని గ్రామస్తులు కొనియాడారు.అనంతరం అంగన్‌వాడీ టీచర్ నుంచి సూపర్వైజర్‌గా పదోన్నతి పొంది మహేశ్వరంలో విధులు నిర్వహిస్తున్న ఆకుల శ్రీదేవిని గ్రామస్తులు సత్కరించారు. ఈకార్యక్రమంలో ఉప సర్పంచ్ పద్మ,వార్డు సభ్యులు రఘుమారెడ్డి, గిరిజ,బిపాసా, సంజీవ, ప్రవీణ్,పద్మరమేష్ తదితరులు పాల్గొన్నారు.



శ్రీ సేవాలాల్ జయంతి ఉత్సవాలను జయప్రదం చేయాలి

రాష్ట్ర గిరిజన నాయకులు రవీందర్ నాయక్

నవతెలంగాణ-ఆమనగల్

శ్రీ సంత్ సేవాలాల్ జయంతి ఉత్సవాలను జయప్రదం చేయాలని రాష్ట్ర గిరిజన నాయకులు రవీందర్ నాయక్ పిలుపునిచ్చారు. ఆదివారం ఆమనగల్ పట్టణంలో ఏర్పాటు చేసిన సేవాలాల్ జయంతి ఉత్సవాల సమావేశంలో స్థానిక నాయకులతో కలిసి ఆయన మాట్లాడారు. గిరిజనుల ఆరాధ్య దైవమైన శ్రీ సంత్ సేవాలాల్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు గిరిజనులందరూ సహకరించాలని ఆయన కోరారు. గిరిజన సాంప్రదాయం ఉట్టిపడేలా సేవాలాల్ జయంతి ఉత్సావాలను నిర్వహించేందుకు గిరిజన నాయకులు తీర్మానించారు. కార్యక్రమంలో ఆమనగల్ మున్సిపల్ చైర్మెన్ నేనావత్ రాంపాల్ నాయక్, జిల్లా ఎస్సీ ఎస్టీ యాక్ట్ మానిటరింగ్ కమిటీ సభ్యులు డాక్టర్ పత్య నాయక్, మేడిగడ్డ మాజీ సర్పంచ్ అంబర్ సింగ్, మాజీ ఉపసర్పంచులు మల్లేష్, ప్రశాంత్ నాయక్, దశరథ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



మోడీ కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం

బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి రఘు రాములు గౌడ్

నవతెలంగాణ-కేశంపేట

భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీ చేపట్టిన గావ్ గావ్ చలో.. ఘర్ ఘర్ చలో కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బీజేపీ కేశంపేట మండల ప్రధాన కార్యదర్శి రోల్ల రఘు రాములు గౌడ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని బీజేపీ పార్టీ కార్యాలయ ఆవరణలో రఘు రాములుగౌడ్ ఆధ్వర్యంలో బీజేపీ మండల కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రఘురాములుగౌడ్ మాట్లాడుతూ దేశ అభివృద్ధి కోసం భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఎంతో కృషి చేశారని తెలిపారు. మోదీ ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను గ్రామ గ్రామంలో ప్రతి ఇంటికీ తెలియజేయడమే మన లక్ష్యం అన్నారు. పార్లమెంట్ ఎన్నికలలో బీజేపీ పార్టీ విజయమే లక్ష్యంగా ప్రతీ కార్యకర్త కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు మోటె శ్రీనివాస్, బీజేపీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



దేశ వ్యాప్త సమ్మెలో మధ్యాహ్న భోజన కార్మికులు

సంఘం రాష్ట్ర రాష్ట్ర అధ్యక్షులు ఏ.స్వప్న

నవతెలంగాణ-మంచాల

ఈ నెల 16 న జరిగే దేశ వ్యాప్త సమ్మె గ్రామీణ భారత్ బంద్ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన పథకం కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఏలమోనీ స్వప్న పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలో జరిగిన మధ్యాహ్న భోజన కార్మికుల యూనియన్ మండల కమిటీ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా, కార్మిక, కర్షక, వ్యవసాయ కూలీల వ్యతిరేక విధానాలకు నిరసనగా దేశ వ్యాప్తంగా సమ్మె నిర్వహిస్తున్నట్టు తెలిపారు. మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనలు, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ పోచమొని కృష్ణ, మధ్యాహ్న భోజన యూనియన్ జిల్లా కోషాదికారి సరిత, మండల నాయకులు అలివేలు, స్వాతి, రంగమ్మ, జంగమ్మ , రాజమ్మ అండాలు తదితరులు పాల్గొన్నారు.



మంచిరేవులలో ఘనంగా మల్లన్న జాతర ఉత్సవాలు

నవతెలంగాణ గండిపేట్

నార్సింగ్ మున్సిపాలిటీలోని మంచిరేవుల గ్రామంలో మల్లన్న జాతర ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఆదివారం గొల్ల కురువ యాదవ సంఘం, గ్రామస్తుల పెద్దల సమక్షంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్వామికి కళ్యాణం పట్టు వస్త్రాలు వడిబియ్యం పసుపు కుంకుమ, బోనాలు నైవేద్యం పండ్లు ఫలహారా సమర్పించారు. మహిళలు బోనాలతో ఊరేగింపు శివసత్తులు పూనకాలు డప్పులు దరువులు పోతురాజుల విన్యాసాలతో స్వామి వారిని వేడుకున్నారు. మాజీ సర్పంచులు మేకల ప్రవీణ్ యాదవ్, సంజీవరెడ్డి, వైస్ఎంపీపీ పాపిరెడ్డి కౌన్సిలర్లు మైలారం నాగపూర్ణ శ్రీనివాస్ పద్మవి రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యులుగా నార్సింగ్ చైర్ పర్సన్ రేఖ యాదగిరి, వైస్ చైర్మన్ వెంకటేష్ యాదవ్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు అశోక్ యాదవ్ చుట్టుపక్కల గ్రామాల నాయకులు, మాజీ వార్డు సభ్యులు, నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



విప్ ధిక్కరిస్తే ఉపేక్షించం

- డీసీసీ అధ్యక్షులు చల్లా నర్సింహారెడ్డి
- ఇప్పటికే మర్రి నిరంజన్ రెడ్డిని సస్పెండ్ చేశాం
- పార్టీ ముఖ్యం..పదవులు కాదు
- పార్టీ నిర్ణయాన్ని ధిక్కరిస్తే వేటు తప్పదు
- మిగతా కౌన్సిలర్లు పునరాలోశించాలి
- పార్టీ ప్రతిపాధించిన చైర్మన్‌కు మద్దతు ఇవ్వాలి
- పార్లమెంటు ఎన్నికల తరుణంలో అవిశ్వాలా..?
- పార్టీ కౌన్సిలర్ల అందరికీ విప్ జారీ చేశాం



నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి

పార్లమెంట్ ఎన్నికలు సమిపిస్తున్న తరుణంలో మున్సిపల్ చైర్‌పర్సన్ అవిశ్వాసం పెట్టడం సరికాదని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డి తెలిపారు. పార్టీ ముఖ్యం తప్ప, పదవులు కాదని తెలిపారు. పార్టీ నిర్ణయాన్ని ధిక్కరించిన మర్రి నిరంజన్ రెడ్డిపై సస్పెండ్ చేశామని వివరించారు. బల నిరూపణలో విప్ ధిక్కరిస్తే ఉపేక్షించబోమని హెచ్చరించారు. మిగతా కౌన్సిలర్ పునరాశించాలని సూచించారు. పార్టీ కౌన్సిలర్ అందరికీ విప్ జారీ చేశామన్నారు. పార్టీ నిర్ణయానికి కట్టుబడి ఉండాలని సూచించారు. ఆదిభట్ల మున్సిపాలిటీలో పార్టీ సూచించిన చైర్మన్ అభ్యర్థికి మద్దతు ఇవ్వాలని తెలిపారు. ఈ మేరకు ఇబ్రహీంపట్నంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పార్టీ సీనియర్ నాయకులు ఈసీ శేఖర్ గౌడ్, ధన్ రాజ్ గౌడ్‌లో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంటు ఎన్నికల సమీపిస్తున్న తరుణంలో సొంత పార్టీ చైర్మన్‌లపై కాంగ్రెస్ కౌన్సిలర్లు అవిశ్వాసాన్ని పెట్టడం సరికాదన్నారు. దేశంలో రాహుల్‌గాంధీని ప్రధాని చేసుకునేందుకు పార్టీ శ్రేణులు అంతా కలిసికట్టుగా పని చేయాలని సూచించారు. ఈ తరుణంలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో పార్టీ ఎమ్మెల్యే విజయం సాధించారని చెప్పారు. కార్యకర్తల ఉత్సాహాన్ని నీరు కార్చకుండా పార్లమెంటు ఎన్నికల్లో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు. ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ఆదేశాల మేరకు ప్రతి ఒక్కరూ కట్టుబడి పని చేయాలన్నారు. ఆదిభట్ల మున్సిపాలిటీలో పార్టీ చైర్మన్‌పై ఇతర పార్టీ కౌన్సిలర్లతో కలిసి కాంగ్రెస్ కౌన్సిలర్లు అవిశ్వాసం పెట్టిన మర్రి నిరంజన్ రెడ్డిని పార్టీ నుంచి సస్పెండ్ చేశామని చెప్పారు. ఆయనకు పార్టీ కౌన్సిలర్లు మద్దతు ఇవ్వవద్దని సూచించారు. పార్టీ సూచించిన వారికే మద్దతు తెలపాలున్నారు. పార్టీ కౌన్సిలర్ అందరికీ విప్ జారీ చేశామన్నారు. విప్ కు ధిక్కరించి పార్టీకి వ్యతిరేకంగా ఎవరు ఓటు వేసిన వారిని సైతం పార్టీ నుండి సస్పెండ్ చేస్తామని గుర్తు చేశారు. తుర్కయాంజాల్, పెద్ద అంబర్ పేట మున్సిపాలిటీల్లో చైర్మన్లు, వైస్ చైర్మన్‌పై కూడా జిల్లా కలెక్టర్‌కు నోటీస్ ఇచ్చారన్నారు. వారికి కూడా డీసీసీ నుంచి ఫోన్లు చేసి మాట్లాడినట్టు చెప్పారు. ఏదైనా నిర్ణయం తీసుకోవాలంటే పీసీసీ, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, డీసీసీ, స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావాలన్నారు. వారి సూచనలు పాటించాలని అన్నారు. ప్రస్తుతం అవిశ్వాసం పెట్టేందుకు ప్రయత్నిస్తున్న కౌన్సిలర్లందరికి విప్ జారీ చేశామన్నారు. ఈ విలేకరుల సమావేశంలో మాజీ సర్పంచ్ బంగారిగాల్ల శేఖర్, జైపాల్ రెడ్డి, విజయ శేఖర్ రెడ్డి, చిరంజీవి, రామ లింగం, కొత్త యాదగిరి, సతీష్, బోసుపల్లి వీరేష్ ఉన్నారు.

ఘనంగా ఎస్వీ ఫార్మా కౌంటీ లాంచింగ్ వేడుకలు





- శ్రీ శాస్త్ర ఇన్ఫ్రా డెవలపర్స్, గరుడ ఎస్టేట్స్ సంయుక్తల ఆధ్వర్యంలో వేలాదిగా తరలివచ్చిన రియల్ ఎస్టేట్ ప్రియులు

నవతెలంగాణ-ఆమనగల్

కడ్తాల్ మండలంలోని మైసిగండి మైసమ్మ ఆలయం సమీపంలో ఉన్న టోల్ ప్లాజా వద్ద ఆదివారం ఎస్వీ ఫార్మా కౌంటీ వేంచర్ లాంచింగ్ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. రియల్ ఎస్టేట్ రంగంలో రారాజులు అయిన శ్రీ శాస్త్ర ఇన్ఫ్రా డెవలపర్స్, గరుడ ఎస్టేట్స్ సంయుక్తల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎస్వీ ఫార్మా కౌంటీ వేంచర్ లాంచింగ్ రోజే 20 శాతానికి పైగా ప్లాట్లు హాట్ కేక్‌లా అమ్ముడు పోయాయని వేంచర్ నిర్వాహకులు తెలిపారు. కడ్తాల్ టోల్ ప్లాజాకు అతి సమీపంలో అహ్లాదకరమైన వాతావరణంలో నివాసయోగ్యమైన ప్రదేశంలో సర్వాంగ సుందరంగా ఎస్వీ ఫార్మా కౌంటీ రూపుదిద్దుకుంటుందని వారు చెప్పుకొచ్చారు. హైదరాబాద్ శ్రీశైలం హైవేకు సమీపంలో ఉన్న ఈవేంచర్ సమీపంలో ప్రపంచంలోనే అతి పెద్దదైన పిరమిడ్ మెడిటేషన్ సెంటర్, ఫార్మా సిటీ, శంషాబాద్ ఎయిర్ పోర్టు, అవుటర్ రింగ్ రోడ్డు, అమెజాన్ డాటా సెంటర్లు ఉన్నాయని వారు గుర్తుచేశారు. అదేవిధంగా శ్రీశైలం హైదరాబాద్ జాతీయ రహదారి పక్కనే ఉండడంతో హైదరాబాద్‌లోని ఏ ప్రాంతానికి వెళ్ళాలన్న ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రయాణించ వచ్చున్నారు. సిటీకి కూతవేటు దూరంలో శ్రీ ఫార్మా కౌంటీలో నివాసముంటే ప్రశాంతమైన వాతావరణం, ఆహ్లాదకరంగా ప్రకృతి ఒడిలో ఉంటున్న భావన కలుగుతుందని వారు పేర్కొన్నారు. డీటీసీపీలే అవుట్ తో క్లియర్ టైటిల్, రేరా సర్టిఫైడ్‌గా రూపొందిన ఈ వేంచర్ మొత్తం 40/33 సైట్ బ్లాక్ టాప్ రోడ్డు, అండర్ గ్రౌండ్ డ్రయినేజీ, చుట్టూ ప్రహరీ గోడ ఏర్పాటుతో పాటు 24 గంటల సెక్యూరిటీ సదుపాయంతో పాటు చిల్డ్రన్స్ పార్క్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్లాట్ల కొనుగోలు దారుల అవసరాలకు అనుగుణంగా బ్యాంకు లోను సదుపాయం కల్పిస్తామని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో శ్రీ శాస్త్ర ఇన్ఫ్రా డెవలపర్స్ యం.డీ లేఖవానీ వీటా, గరుడ ఎస్టేట్స్ యం.డీ ఈ.మహేష్, డైరెక్టర్స్ ఫణిందర్, యుగంధర్, ఆంజనేయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

'వాహన దారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి'

నవతెలంగాణ-ఆమనగల్



వాహన దారులు ట్రాఫిక్ నిబంధనలు తప్పక పాటించాలని ట్రాఫిక్ ఎస్ఐ రవీందర్ నాయక్ అన్నారు. ఆదివారం ఆమనగల్ పట్టణంలో ట్రాఫిక్ నిబంధనలపై వాహన దారులకు అవగాహన కల్పించారు. నిబంధనలు పాటించని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. అనంతరం కడ్తాల్ టోల్ ప్లాజా వద్ద సిబ్బందితో కలిసి ఆయన వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా 25 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేసినట్టు ఆయన తెలిపారు. అదేవిధంగా అజాగ్రత డ్రైవింగ్ కేసులు 10, హెల్మెట్ లేకుండా డ్రైవింగ్ కేసులు 81, లైసెన్స్ లు లేని కేసులు 21, రాంగ్ సైడ్ డ్రైవింగ్ కేసులు 5, మైనర్ డ్రైవింగ్ కేసులు 3, మొత్తం 145 కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నట్టు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో ట్రాఫిక్ కానిస్టేబుల్స్, సిబ్బంది పులేందర్, రామస్వామి, సంతోష్, రవికాంత్, రవీందర్ గౌడ్, వెంకట్ రెడ్డి, శ్రీరామ్, నరేందర్, వెంకటేష్, లా అండ్ ఆర్డర్ స్టాఫ్ ఎస్ఐ వరప్రసాద్, ఏఎస్ఐ ప్రసాద్ జీ తదితరులు పాల్గొన్నారు.

బ్యాడ్మింటన్ కోర్టుకు స్థలం కేటాయించాలని ఎమ్మెల్యే కు వినతి

నవతెలంగాణ-ఆమనగల్



బ్యాడ్మింటన్ కోర్టుకు కావలసిన స్థలాన్ని కేటాయించాలని కోరుతూ ఆమనగల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ సభ్యులు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఆదివారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపినట్టు వారు చెప్పుకొచ్చారు. అనంతరం ఎమ్మెల్యేకు ఆమనగల్ పట్టణంలో బ్యాడ్మింటన్ ఆట స్థలం కోసం స్థలాన్ని కేటాయించాలని కోరుతూ వినతి పత్రం అందజేసినట్టు వారు తెలిపారు. ఈవిషయమై ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సానుకూలంగా స్పందించినట్టు వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏబీఏ అధ్యక్షులు కృష్ణ నాయక్, ప్రధాన కార్యదర్శి కొట్ర మల్లేష్, గౌరవ అధ్యక్షులు వెంకటేష్, సలహాదారులు పర్వతాలు, పాపిశెట్టి అరవింద్, కోశాధికారి బాణావత్ రవి, ఉపాధ్యక్షులు తిరుపతి, అప్పం శ్రీను, ఎంగలి ప్రసాద్, యాదయ్య, దేవా, జంగయ్య చుక్క నరేందర్, పవన్ కళ్యాణ్, వేణు తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం





- జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మంచాల 1989-90 బ్యాచ్ 10వ తరగతి పూర్వ విద్యార్థులు

నవతెలంగాణ-మంచాల

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మంచాల 1989-90లో 10వ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం శ్రీ కళ కన్వెన్షన్‌హాల్ ఇబ్రహీంపట్నంలో జరిగిందని జెడ్పీఎచ్ఎస్ మంచాల పూర్వ విద్యార్థులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ 34 ఏండ్ల క్రితం ఒకే పాఠశాలలో చదువుకున్న తాము అందరం ఒకే దగ్గర కలుసుకోవడం సంతోషకరమన్నారు. 102 మందికి గాను 82 మంది కలుసుకున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయులు ప్రహ్లాద్, మాధవరెడ్డి, పూర్వ విద్యార్థులు దండే టికార్ రవి, లట్టు పల్లి చంద్ర శేఖర్‌రెడ్డి, దండేటీకార్ శివ కుమార్, మహిపాల్‌రెడ్డి, వెంకటేష్, చింత క్రింది యాదగిరి, శ్రీనివాస్ రెడ్డి, జంగయ్య కర్ణాకర్ రెడ్డి, యాదగిరి రెడ్డి, యాదయ్య, అనిత, విజయ లక్ష్మి, అపర్ణ, జలజలత, కవిత తదితరులు పాల్గొన్నారు.



నక్కలపల్లి పంచాయతీ పాలకవర్గానికి ఘన సన్మానం

నవతెలంగాణ-మొయినాబాద్



పంచాయతీ సర్పంచ్, పాలకవర్గం పదవీకాలం ముగియడంతో ఆదివారం గ్రామపంచాయతీలో సన్మాన వీడ్కోలు కార్యక్రమాన్ని నిర్వహించారు. మండలంలోని నక్కలపల్లి గ్రామపంచాయతీలో మాజీ సర్పంచ్ బస్వపురం స్వప్న అంజయ్యగౌడ్ ఆధ్వర్యంలో పంచాయతీ పాలకవర్గాన్ని శాలువా, పూలదండలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ గ్రామస్తుల సహకారంతో పార్టీలకు అతీతంగా గ్రామాభివృద్ధి చేశామని అన్నారు. గ్రామస్తులు తమపై నమ్మకంతో సర్పంచ్, వార్డు సభ్యులను ఓట్లు వేసి గెలిపించినందుకు వారి నమ్మకాలను వమ్ము చేయకుండా గ్రామంలోని అన్ని వార్డులను అభివృద్ధి చేశామని అన్నారు. ప్రభుత్వం నుండి వచ్చిన నిధులు కాక సొంత నిధులతో సైతం గ్రామంలో సీసీ రోడ్లు అండర్ డ్రయినేజీ, పల్లె ప్రకృతి వనం, క్రీడా ప్రాంగణం, శ్మశానవాటిక లాంటి ఎన్నో అభివృద్ధి పనులు గ్రామంలో చేపట్టినట్టు తెలిపారు. గ్రామ అభివృద్ధి కోసం గ్రామస్తులు అందించిన సహకారం మరువలేనిది అని, అలాగే అధికారులు తమ వంతు సహాయాన్ని అందించాలని వారందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. వచ్చే గ్రామపంచాయతీ ఎన్నికల్లో గ్రామస్తులు ఆశీర్వదిస్తే తప్పక గ్రామంలో నూరుశాతం అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు. పాల్గొన్న వారందరికీ మాజీ సర్పంచ్ దంపతులు నవ తెలంగాణ క్యాలెండర్ ను బహుకరించారు. కార్యక్రమంలో పంచాయతీ పాలకవర్గం గ్రామ పెద్దలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కట్టమైసమ్మ జాతర ఉత్సవాలు







నవతెలంగాణ-తాండూరు

తాండూరు పట్టణ కేంద్రంలో ఆదివారం గుమస్తా నగర్‌లోని కట్ట మైసమ్మ దేవాలయ జాతర బోనాల ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పండగ కార్యక్రమాలు అభిషేకం పల్లకి సేవ బోనాలు అంగరంగ వైభవంగా కొనసాగాయి. ఈ సందర్భంగా నాయకులు ప్రజాప్రతినిధులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

